VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702993

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

సంపుటి 19 సంచిక 30] విజయవాడ 18—4—1969 శుక్రవారం [6 పేజీలు 12 పై.

ఫోన్ నెం. 6322

6 లక్షల కిలోవాట్ల శక్తిగల భాక్రా విద్యుత్ కేంద్రానికి ప్రారంభం

సోవియట్ - భారత ప్రజల మైత్రికిది చిహ్నమని ఉపరాష్ట్రపతి ప్రశంస

భాక్రా నంగల్, ఏప్రిల్ 17

సోవియట్ సహకారంతో భాక్రా నంగల్ కుడివైపున నిర్మించిన 60 లక్షల కిలోవాట్ల శక్తిగల బ్రహ్మాండమయిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ప్రారంభోత్సవంచేస్తూ, సోవియట్-భారత ప్రజల మైత్రికి భాక్రానంగల్ చిహ్నం కాగలదనే ఆశాభావం వెలిబుచ్చారు

ఉజ్వల భవిష్యత్ కోసం భారత జాతి పెట్టుకున్న ఆశలను ఈదేవే అధునాతన దేవాలయంగా, భాక్రా నంగల్‌ను ఉపరాష్ట్రపతి అభివర్ణించారు

పట్టుదల, దీక్ష వుంటే ప్రజలు ఎటువంటి విజయాలనైనా సాధిస్తారనటానికి కిది తార్కాణమని చెప్పారు.

భాక్రా నంగల్‌వంటి సకలార్థ ప్రాజెక్టుల నుంచి లభించే విద్యుచ్ఛక్తి ద్వారా అనేక లక్షల, మధ్యరకం ఎర్రిశమంద్వారా దేశంలో విడుదలయ్యే ఉద్యోగాన్ని నిర్మూలించవచ్చుననే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సోవియట్ సహకారంతో భాక్రానంగల్ కుడివైపున నిర్మించిన ఈమహత్తర విద్యుత్ కేంద్రం 'సోవియట్ భారత మహాప్రజల మైత్రికి చిహ్నం' అని చెప్పారు.

శ్రీ గిరి తన ప్రసంగంలో యింకా ఇలా అన్నారు.

దేశంలో అనేక నదులకు వరదలువచ్చి వేలాదిమైళ్ళ విస్తీర్ణంగల సారవంతమయిన భూములు, పల్లెలు, పట్టణాలు సీటా నీట మునిగి పోతున్నాయి. ఈవరదలు అదుపులోకితెచ్చి, జలసంపదను ఇరిగేషన్ అభివృద్ధికి ప్రయత్నించాలి

తక్కువపెట్టుబడులలో హెచ్చు ప్రయోజనాలు యిచ్చే ఎత్తకాల గురించి ప్రణాళికా పేత్తలు ఆలోచించాలి.

భాక్రానంగల్ ప్రాజెక్టుకు సాయం చేసిన, అమెరికా, సోవియట్ యూనియన్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో యింజనీర్లు ఎనిచేసిన శ్రమికులను అభినందించారు.

శ్రీ వి. వి. గిరి ప్రారంభోత్సవంచేసిన విద్యుత్ కేంద్రం మొత్తం ఉత్పత్తి 6 లక్షల కిలోవాట్లు వుంది. ఈ కేంద్రంలో మొత్తం అయిదు టర్బయిన్లు వున్నాయి. కేంద్రం నిర్మాణానికి సుమారు 59.7 కోట్లు ఖర్చయింది

ఇందులో సోవియట్ యిచ్చిన రుణం రు 10.4 కోట్లు వరకు వుంటుంది.

భాక్రానంగల్ ప్రాజెక్టులో అయిదవ యూనిట్ అయిన కుడి కాల్వ విద్యుత్ కేంద్రం ఉత్పత్తి ప్రారంభంతంతో, యిక్కడ మొత్తం ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తి 1050 మెగావాట్లకు చేరింది. దేశంలో వున్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలన్నింటికంటే భాక్రానంగల్ పెద్దది.

ఈ కేంద్రం నుంచి పంజాబ్, హర్యానా హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీలకు ఎడ్యుత్ సప్లయి అవుతుంది

భాక్రానంగల్ ప్రాజెక్టు ప్రభావం ఆప్రాంతంమీద అప్పుడే చాలా కల్పిస్తున్నదని, ఆహార ధాన్యాల ఉత్పత్తి, ప్రాజెక్టు క్రింద గణనీయంగా పెరిగిందని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. యల్. రావు అన్నారు.

ప్రాజెక్టువల్ల అదనంగా 35 లక్షల ఎకరాలకు నీరు లభించిందని, 12 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతున్నదని అన్నారు. పీస్ - పబ్లిక్‌నదులను కలపటంతో విద్యుత్ కేంద్రంఉత్పత్తియింకా పెరుగుతుంది

విద్యుత్ ఉత్పత్తి ఎత్తకాలను త్వరత్వరగా పూర్తిచేయకపోతే 1973-74 నాటికి పంజాబ్, హర్యానా, ఢిల్లీ ప్రాంతాలకు 10 లక్షల కిలోవాట్లు విద్యుత్ కొరత ఏర్పడుతుందని అన్నారు

ఉన్నతాధికార తెలంగాణా అభివృద్ధి కమిటీ ఏర్పాటు

రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 17

తెలంగాణా సమస్యపై లోకసభలో ఏప్రిల్ 11 వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేసిన ప్రకటనకు అనుగుణంగా ఉన్నతాధికార తెలంగాణా అభివృద్ధి కమిటీని, ప్రణాళికా అమలు కమిటీని ఏర్పాటుచేయడానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయించింది.

అభివృద్ధి కమిటీకి ముఖ్యమంత్రి అధ్యక్షులుగా వుంటారు. ప్రణాళికా సంఘం సభ్యులు ఒకరు, తెలంగాణాకు చెందిన రాష్ట్ర మంత్రులు, తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు

ప్రధాని తన ప్రకటనలో పేర్కొన్న విధంగా ఈ కమిటీ ప్రధాన కార్యక్రమాలు ఉంటాయి. పంచవర్ష ప్రణాళిక మొత్తం వనరులలో భాగంగా సాధించవలసిన ఆర్థిక, భౌతిక లక్ష్యాలు. తెలంగాణా ప్రాంతానికి సంబంధించి చేపట్టవలసిన కార్యక్రమాలను, పథకాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది.

ఆ కార్యక్రమాలు, పథకాలు ఎలా అమలు జరుగుతున్నాయో ఎప్పటికప్పుడు సమీక్షించి రాష్ట్రప్రభుత్వానికి సలహా యిస్తుంది

ప్రణాళికా అమలు కమిటీకి ప్రణాళికా సంఘం సలహాదారు అధ్యక్షులుగా ఉంటారు. ఈ కమిటీలో కేంద్ర ఆర్థిక, హోం మంత్రిత్వశాఖల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు

తెలంగాణా త్వరిత అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికా కార్యక్రమం పథకాల వాస్తవ అమలును గురించి రాష్ట్రప్రభుత్వం అప్పుడప్పుడు సమీక్షిస్తూంది.

ప్రతి మూడు మాసాలకు ఈ కమిటీ సమావేశమై ప్రధానికి, ముఖ్యమంత్రికి సమర్పించే నివేదికలను తయారు చేస్తుంది.

ఈ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులుగా రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, ఆర్థికశాఖ కార్యదర్శి, ప్రణాళిక సంఘం కార్యదర్శి ఉంటారు

తెలంగాణాకుస్వయం పాలనకై ప్రధానితో శ్రీ లక్ష్మణ్ చర్చలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 18

ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణానుస్వయం పాలనా రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని నేటి రాత్రి ప్రధానితో చర్చలు జరిపిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాజీ సమాచార శాఖ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ కోరారు

ప్రధాని ఇటీవల ప్రకటించిన అష్టసూత్ర పథకం పరిస్థితికి తగినట్లుగాలేదని ఆమెతో శ్రీ లక్ష్మణ్ చెప్పినట్లుగా తెలుస్తున్నది.

మంత్రుల యిండ్లముందు ఆందోళనకారులధర్నా

హైదరాబాద్, ఏప్రిల్ 17

రాష్ట్ర మంత్రుల యిండ్లముందు నేడు ప్రత్యేక తెలంగాణా ఆందోళన కారులు ధర్నా జరిపారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని కోరుతూనినాదాలుచేస్తూ ముఖ్యమంత్రియింటి ముందు ధర్నా జరిపిన కి మంది బాలురను, 5 గురు బాలికలను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు

రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి రాజు ఇంటి ముందు ధర్నా జరిపిన 9 మందిని కూడా పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు పోలీసు ఇన్‌స్పెక్టర్‌జనరల్ కార్యాలయం ముందు ధర్నా జరిపినన్ గురు బాలికలను కూడా కస్టడీలోకి తీసుకున్నారు.

మంత్రి రాజీనామా చేయాలని, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని డిమాండ్ చేస్తూ శ్రీ సిద్ధారెడ్డి యింటి ముందు ధర్నా జరిపిన వారిలో పోలీసులు తొంగిచూచారు.

రేపటి ధర్నాలో శ్రీమతి సదాలక్ష్మి పాల్గొంటుందట

ప్రజాసమితి శాఖాధిక అధ్యక్షురాలు టి. యస్. సదాలక్ష్మి రేపు జరిగే ధర్నా జరపగలదని నేడొక పత్రికా ప్రకటనలో ప్రజాసమితి తెలియ చేసింది.

విద్యార్థి నాయకుడు శ్రీ సుధాకరరెడ్డి సుల్తాన్ బజార్‌లో ధర్నా జరిపే మరొక జట్టుకు నాయకత్వం వహిస్తారని కూడా ఆ ప్రకటనలో తెలియచేశారు.

హోం గార్డుల సహాయం

జంటనగరాలలో జరుగుతున్న తెలంగాణా ఆందోళన సందర్భంగా పోలీసులకు సహాయం చేసేందుకు 300 మంది హోం గార్డులను నియమించారు.

నగర పోలీసులకు సహాయంగా శాంతి భద్రతలను కాపాడేందుకు హోంగార్డుల కమాండర్ శ్రీ ప్రతాప్ సింగ్, ఇన్‌స్పెక్టరు కాలాబాన్ నాథర్, మహ్మద్‌ఖాన్, సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ యూనస్‌ఆలీల సహాయంతో నగరంలో అన్నిప్రదేశాలలో పర్యటిస్తున్నారు.

ఆంధ్ర ఉద్యోగులు నివసిస్తున్న 20 కాలనీలలో రక్షణ భద్రతలను కల్పించవలసిన ప్రధాన బాధ్యత హోంగార్డులకు వప్పగించాడు.

78 మంది బాలికలకు కఠిన శిక్షలు

రాజధానిలో నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకు

హైదరాబాద్, ఏప్రిల్ 17

తెలంగాణా ఆందోళనలో పాల్గొని నిషేధాజ్ఞలు ధిక్కరించిన 78 మంది బాలికలకు సిటీ పోలీసు దట్టం క్రింద ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్ శ్రీమతి మంగళాంబ కఠిన శిక్షలను విధించింది

శిక్షలు విధించిన వారిలో వైద్య కళాశాల విద్యార్థినులు కూడా వున్నారు. ఒక వారం నుండి ఒక నెల పాటు ఈ శిక్షలను విధించటం జరిగింది ఒక అమ్మాయిని నాలుగు రోజులు పాటు, మరో యిద్దరిని రెండు సంవత్సరాల పాటు సర్టిఫైడ్ స్కూలుకు పంపించటం జరిగింది

మరో 30 మంది బాలికలను, 55 సంవత్సరాల వృద్ధురాలిని విడిచిపెట్టారు.

తెలంగాణావాదుల కొత్తతరహా ఉద్యమం!

హైదరాబాద్, ఏప్రిల్ 15

హోటళ్ళకుపోయి టిపెన్సులిని కాఫీలు తాగి డబ్బు లెగవేసే కొత్త ఉద్యమాన్ని ప్రత్యేక తెలంగాణా వాదులు ప్రారంభించారు

తెలంగాణా వాదులమని చెప్పుకొంటున్న కొంతమంది ఈరోజు ఉదయం సికింద్రాబాద్‌లో ఒక హోటల్‌కి వెళ్ళి టిపిన్ తిని బిల్లు చెల్లించటానికి నిరాకరించారు. పైగాకొట్టిగ్లాసులు వగల కొట్టారు

ఈ రోజు ఇలా మూడు మూడాలు టిపిన్ తిని, డబ్బులు ఎగవేసినట్లు హోటల్ యజమాని చెప్పాడు ఇదేమిటని అడిగిన హోటల్ మేనేజరును కొట్టబోయారు పోలీసుల్ని పిలవగా కొందరిని అరెస్టు చేశారు.

సికింద్రాబాద్‌హోటళ్ళలో ఇటువంటి సంఘటనలు ఇటీవలసర్వసాధారణ మైపోయినాయని హోటల్ మేనేజర్ అన్నారు. రౌడీలు, అల్లరి మూకల బెదరింపుల మధ్య తమకు భద్రత లేకుండా వున్నదని హోటల్ యజమానులు అంటున్నారు.

ప్రత్యేక తెలంగాణా పరిష్కారమార్గమట!

వరంగల్ మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం

వరంగల్, ఏప్రిల్ 17

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ నిన్న యిక్కడ జరిగిన వరంగల్ పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం తీర్మానించింది

కాంగ్రెసు పార్టీలోని రెండు వర్గాలకు చెందినవారు పత్యేక తెలంగాణాను బలపడుతూ సమావేశంలో ప్రసంగించారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటును మార్క్సిస్టు కౌన్సిలర్ శ్రీ బాలాజీదాసు, జనసంఘ్ కౌన్సిలర్ శ్రీ వల్లెల లక్ష్మీనారాయణలు వ్యతిరేకించారు 12 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణా ప్రజలకు జరిగినఅన్యాయాలకు బాధ్యురాలయిన మంత్రి వర్గం రాజీనామాచేయాలని వారు డిమాండ్ చేశారు

రాజ్యాంగానికి అవసరమయిన సవరణలనుచేసి రక్షణలను అచ్చితంగా అమలు పరచాలని వారు పేర్కొన్నారు జాతీయ సమైక్యత దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా వుండవలసిన అవసరాన్ని గురించి వారు నొక్కి చెప్పారు.

తెలంగాణా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు వొక్కటే మార్గమని కౌన్సిల్ ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు సికింద్రాబాద్‌లో జరిగిన పోలీసు కాల్పులను కౌన్సిల్ ఖండించింది.

78 మంది బాలికలకు కఠిన శిక్షలు

రాజధానిలో నిషేధాజ్ఞలను ధిక్కరించినందుకు

హైదరాబాద్, ఏప్రిల్ 17

తెలంగాణా ఆందోళనలో పాల్గొని నిషేధాజ్ఞలు ధిక్కరించిన 78 మంది బాలికలకు సిటీ పోలీసు దట్టం క్రింద ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్ శ్రీమతి మంగళాంబ కఠిన శిక్షలను విధించింది

శిక్షలు విధించిన వారిలో వైద్య కళాశాల విద్యార్థినులు కూడా వున్నారు. ఒక వారం నుండి ఒక నెల పాటు ఈ శిక్షలను విధించటం జరిగింది ఒక అమ్మాయిని నాలుగు రోజులు పాటు, మరో యిద్దరిని రెండు సంవత్సరాల పాటు సర్టిఫైడ్ స్కూలుకు పంపించటం జరిగింది

మరో 30 మంది బాలికలను, 55 సంవత్సరాల వృద్ధురాలిని విడిచిపెట్టారు.

హరిజనులకు అప్పుల మంజూరు

కృష్ణాకలెక్టర్ శ్రీశాస్త్రివివరణ

బందరు, ఏప్రిల్ 15

పాడి ఎకరులు కొనుక్కోవడానికి, కోళ్ళ పరిశ్రమలను స్థాపించుకోవడానికి కృష్ణా జిల్లాలోని భూ వనతి లేని హరిజనులకు అప్పును మంజూరుచేస్తున్నట్లు కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ వి ఎస్, శాస్త్రి మొవ్వ సంచాయతీ సమితిలోని మంత్రిపాలెం హరిజన వాడలో కమ్యూనిటీహాలుకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు

గ్రామ పంచాయతీ హరిజనుల కొరకు 5 వేల రూపాయల వ్యయంతో కమ్యూనిటీ హాలును నిర్మించింది

కుటుంబ నియంత్రణ పథకాలను అన్వయించుకొని, పొదుపరితనాన్ని చేపట్టడానికి తమ ఆదాయాలను పదిల పరచుకోవలసిందిగా ఆయన హరిజనులకు విజ్ఞప్తి చేశారు.

కూచిపూడిలో 48 చినకాపేవల్లిలో 22 గృహాలను నిర్మించుకోవడానికి భూమి పట్టాలను శ్రీ శాస్త్రి మంజూరుచేశారు.

తమ గ్రామంలో వళువుల అప్పుత్రి నిర్మాణానికి రు. 5 వేలు మంజూరుచేయవలసిందిగా గ్రామసర్పంచ్ శ్రీ చినవెంకటసుబ్బయ్య కలెక్టరును కోరారు.

ఇరుగ్రామస్థులు మంజూరైన హరిజనులకు ఒక్కొక్కరికి ఇండ్లు కట్టుకోవడానికి రు. 100 మంజూరు చేయాలని మొవ్వ సమితి ప్రసిడెంటు శ్రీ వెంకటస్వామి కలెక్టరును కోరారు.

లడక్‌కు పార్లమెంట్ ప్రతినిధివర్గం

ప్రభుత్వానికి స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

లడక్ ప్రాంత సమస్యలను పరిశీలించేందుకు పార్లమెంటు సభ్యుల ప్రతినిధి వర్గాన్ని పంపించే విషయమై పరిశీలించవలసిందిగా లోక్‌సభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రభుత్వాన్ని ఆదేశించారు

లడక్ ప్రాంతానికి ప్రతినిధి వర్గాన్ని పంపాలని అంతకుముందు సభలో ఆప్రాంత ప్రతినిధి శ్రీ కుషక్ బాకుల చేసిన ప్రతిపాదన చాల మంచిదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తెలంగాణాలో పర్యటించేందుకు ఏ సభ్యునికైనా అవకాశం వుంటుంది. అయితే లడక్‌లాంటి దూర ప్రాంతాలకు ప్రభుత్వ సహాయం లేకుండా ప్రతినిధివర్గం పోవడం సాధ్యంకాదని శ్రీ రెడ్డి అన్నారు. యిటీవల లడక్ ప్రాంతంలోని "లేహ్" వద్ద జరిగిన ఘటనల సందర్భంగా సభ్యులువేళ్ళపెట్టిన సాహసాన తీర్మాన సందర్భంగా స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి పై విధంగా సూచన చేశారు

పార్లమెంటు సభ్యుల ప్రతినిధి వర్గాన్ని పంపించాలని మొదట సూచన చేసిన శ్రీ కుషక్ మాట్లాడుతూ లడక్‌ప్రాంతం కొన్ని వందల సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేయబడిన ప్రాంతమని, లడక్ ప్రజలకు ఉద్యోగాల విషయమై సరిగా కేటాయింపులు జరుగలేదని అన్నారు. యిప్పుడు ప్రజలు మేల్కొని తమ హక్కులకై ఆందోళన జరుపుతున్నారని అన్నారు.

లడక్ ప్రాంతాన్ని కేంద్ర ప్రభుత్వపాలన క్రిందకు తీసుకోవాలని, లేనట్లయితే భారత యూనియన్‌లో భాగంగా ప్రత్యేక స్థానం యివ్వాలని శ్రీ కుషక్ డిమాండ్ చేశారు

"లేహ్" ప్రాంతంలో వున్న నిషేధాజ్ఞలను ఉపసంహరించాలని శ్రీ కుషక్ చేసిన సూచనను రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనకు పంపగలనని హోంశాఖా ఉపమంత్రి శ్రీ విద్యాధరక్ శుక్లా అన్నారు

లడక్ ప్రాంతంలోని "లేహ్" సబ్జాం వద్ద జరిగిన ఘటనల వివరాలను మంత్రి అంతకు ముందు వివరించారు.

ఇజ్రాయిల్ సైనికులు ముగ్గురికి గాయాలు

అమ్మాన్, ఏప్రిల్ 17

జోర్డాన్‌నది లోయవద్ద ఈరోజు ఉదయం జరిగిన పేర్పణలో ముగ్గురు యిజ్రాయిల్ సైనికులు గాయపడ్డారు.

ఈరోజు ఉదయం జోర్డాన్ - ఇజ్రాయిల్ సైనికుల మధ్యజరిగిన ఈ పేర్పణలో, ఇజ్రాయిల్ సైనిక వాహనం ఒకటి దెబ్బతిన్నట్లు జోర్డాన్ సైనిక ప్రతినిధి తెలియ చేశారు

దాదాపు 45 నిమిషాల పాటు జరిగిన కాల్పులలో జోర్డాన్‌కు ఎటువంటి నష్టాలు సంభవించలేదని ఆ ప్రతినిధి తెలియచేశారు

హుజూర్ నగర్‌లో సమైక్యతాసదస్సు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 16

ఏప్రిల్ 15 న రాష్ట్రసమైక్యతా సదస్సు హుజూర్ నగర్‌లో జరిగింది హుజూర్ నగర్ తాలూకా కమ్యూనిస్టు సమితి కూడా సదస్సులో పాల్గొంది. కమ్యూనిస్టు నాయకుడు శ్రీ దర్శనిక్షం, చింతలపూడి రాములు, పి. రామారెడ్డి, నారాయణరెడ్డి, ఇండిపెండెంట్లు శ్రీ కోటనారాయణ, శ్రీ దొడ్డా నారాయణరావు మార్క్సిస్టు యోగానందం ప్రభృతులు సదస్సులో మాట్లాడారు రాష్ట్రసమైక్యతను కాంక్షిస్తూ మరొక తీర్మానం చేశారు

జనసంఘ్ ధర్నా విరమణకు వాజ్‌పాయ్ ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బహ్మానందరెడ్డి రాజీనామాను డిమాండ్ చేస్తూ రాజఘట్ వద్ద ప్రారంభించిన ధర్నాను మానివేయవలసిందిగా అఖిలభారత జనసంఘ్ అధ్యక్షులు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ నేడు ఆంధ్రప్రదేశ్ శాఖకు ఆదేశం యిచ్చారు.

తెలంగాణా సమస్యను పార్టీ మహాసభలో సమగ్రంగా చర్చించవచ్చునని ఆయన అన్నారు. ఏప్రిల్ 25, 26 27 తేదీల్లో జరిగే పార్టీ మహాసభకు హెచ్చుమంది ప్రతినిధులు పంపవలసిందిగా ఆయన రాష్ట్ర నాయకుల్ని కోరారు.

విద్యా విధానాల అమల్లో వైఫల్యం

లోక్‌సభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ ఏప్రిల్ 17

విద్యా విధానాలు, కార్యక్రమాలు అమలు జరుపడ లో అవసరమయినంత శ్రద్ధ జరగలేదని నేడు లోక్‌సభలో సభ్యులు విమర్శించారు

విద్యా మంత్రిత్వశాఖ బడ్జెట్ డిమాండ్లపై ప్రసంగిస్తూ 1967 ఆగస్టులో పార్లమెంటు ఆమోదించిన జాతీయ విద్యావిధానం అమలుకు ప్రభుత్వం ఏ చర్యలను తీసుకున్నదని స్వతంత్రపార్టీ సభ్యుడు ప్రొఫెసర్ అమిన్ ప్రశ్నించాడు పార్లమెంటు సభ్యుల 18 అంశాల విద్యా కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయన విమర్శించాడు పార్లమెంటు సభ్యుల కమిటీ తన సిఫార్సులను అందచేసినప్పటికీ ప్రభుత్వం యింతవరకు వాటి అమలుకు ఎటువంటి చర్యలను తీసుకోలేదని శ్రీ అమిన్ విమర్శించాడు.

అంగీకారం కుదిరిందని శ్రీ భగత్ అన్నారు

సోషలిస్టు దేశాలతో మనుగుతున్న వాణిజ్యం

సోవియట్ దేశాలతో భారత్ వాణిజ్య

(మిగతా 2 వ పేజీలో)

త్వరలో పొగాకు ఎగుమతి పథకం

లోక్‌సభలో వాణిజ్యమంత్రి శ్రీభగత్ హామీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 17

పొగాకు ఎగుమతికి అవసరమయిన పథకాన్ని రూపొందించటం జరుగుతుందని నేడు లోక్ సభలో విదేశవాణిజ్యశాఖా మంత్రి శ్రీ బి ఆర్. భగత్ హామీనిచ్చారు.

విదేశ వాణిజ్యశాఖ బడ్జెటు డిమాండ్లపై జరిగినచర్చకు సమాధానమిస్తూ ఈ విషయాన్ని పొగాకు ఉత్పత్తిదార్ల ప్రతినిధులతో చర్చలు జరపటం జరిగిందని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీరంగాకు శ్రీలగన్ తెలియజేశారు ప్రస్తుతం వున్న నిల్వలను స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ కొనుగోలు చేయాలని చర్చలు సందర్భంగా

విద్యార్థులసమైక్యత కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 17

వేర్పాటు శక్తులకు వ్యతిరేకంగాను, ఐక్యతా శక్తులను పటిష్టవంతం చేసేందుకుగాను విద్యార్థుల, యువజనుల సమైక్యతా కమిటీ నేడిక్కడ ఏర్పాటయింది.

ఈ రోజు ఉదయం జరిగిన యువజన, విద్యార్థి ప్రతినిధుల సమావేశంలో ఈ సమైక్యతా కమిటీ ఏర్పడింది. సమావేశానికి యువజన నాయకులు, వివిధ కాలేజి యూనియన్ ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రత్యేక తెలంగాణా పేరులో రోజు రోజుకి దిగజారుతున్న పరిస్థితిపట్ల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.

ఎటువంటి చర్యలు తీసుకోనందువలననే ప్రస్తుత ఆందోళన హింసాయుత రూపాన్ని ధరించిందని, దానివలన అభివృద్ధి కార్యక్రమాలకు, దేశ ఐక్యతకు సంబంధించి అనేక తీవ్రమైన అవరోధాలు ఎర్పడుతాయని సమావేశం అభిప్రాయ పడింది.

తెలంగాణాలోజరిగిన తీవ్రమైన అన్యాయాలను ప్రభుత్వ, ప్రజల దృష్టికి తెచ్చేందుకు ఆందోళనను ప్రారంభించటం జరిగింది అయితే ఈ ఆందోళనను కొంతమంది స్వార్థపర రాజకీయ పేత్తలు వినియోగించుకుంటున్నారని సమావేశం అభిప్రాయాన్ని వెలిబుచ్చింది

ప్రత్యేక తెలంగాణా నినాదం దేశ విచ్ఛిన్నతకు దారితీస్తుంది. ఆంధ్ర ప్రదేశ్ కనుక రెండు రాష్ట్రాలుగా విభజిస్తే, భాషావిభజనపై ఏర్పడిన అనేక రాష్ట్రాలు విడివడి దేశఐక్యతకే ప్రమాదం వచ్చే పరిస్థితి వున్నది.

తెలంగాణా రక్షణల అమలుకు చివరి కంటా పోరాడుతూ రాష్ట్ర సమైక్యత కాపాడుకునేందుకు పోరాడాలని కమిటీ నిర్ణయించుకున్నది.

సమావేశంలో ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి యూనియన్ మాజీ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ రెడ్డి ప్రసంగిస్తూ, తన తమకోర్కెల సాధనకు పిరికివాళ్ళు మాత్రమే హింసాయుత పద్ధతులను అవలంబిస్తారని అన్నాడు. పోలీసుల మితిమీరిన చర్యలను విమర్శిస్తూ కాల్పులు జరిగిన ప్రతిచోట న్యాయ విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వేర్పాటు ధోరణులనుహింసాత్మక చర్యల సవాల్‌ను విద్యార్థులు యువజనులు ఎదుర్కొనవలసిన సమయం ఆసన్న మయిందని సమావేశంలో ప్రసంగించిన ఏ వి. కాలేజి విద్యార్థి యూనియన్ అధ్యక్షులు శ్రీ సదానంద్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యత కొరకు, తెలంగాణా రక్షణల అమలుకు తుది రక్తపుబొట్టు వరకు పోరాడాలని శ్రీ సదానంద్ అన్నారు.

సమావేశానికి ఉస్మానియా విద్యార్థుల యూనియన్ మాజీ సహాయ కార్యదర్శి శ్రీ దేవేంద్రరెడ్డి అధ్యక్షత వహించారు, యస్ బి కాలేజి అధ్యక్షులు శ్రీ మోహన్ రెడ్డి వందన సమర్పణచేశారు

యువజనుల, విద్యార్థుల సమైక్యత కమిటీకి ఈ క్రింది అఫీసు బేరర్లను ఎన్నుకున్నారు అధ్యక్షులు శ్రీ కె దేవేంద్రరెడ్డి ఉపాధ్యక్షులు • శ్రీ సూర్యారావు (విద్యార్థి నాయకులు). ప్రధానకార్యదర్శి : శ్రీ ఆర్. మోహనరెడ్డిసహాయకార్యదర్శి శ్రీ సాయాలు (న్యూ సైన్సు కాలేజీ విద్యార్థి యూనియన్ ప్రధానకార్యదర్శి) కార్య నిర్వాహక కమిటీ. వి. ఆచార్య (వి వి కాలేజి యూనియన్ అధ్యక్షులు). వి చంద్రశేఖరరెడ్డి (వి. వి. కాలేజి సహాయ కార్యదర్శి) రవీంద్ర రెడ్డి (వి. వి. కాలేజి అధ్యక్షులు) వి మోహనరెడ్డి (అగర్వాల్ కాలేజి యూనియన్ ప్రధాన కార్యదర్శి) భూపేష్ (ఉస్మానియా మెడికల్ కాలేజి), ప్రభాకరరెడ్డి (నిజాం కాలేజి)

అచ్చంపేటలో కాల్పులు

హైదరాబాద్, ఏప్రిల్ 17

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట అనువత్తి ముందు రాళ్ళవర్షం కురిపిస్తున్న గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు నిన్న కాల్పులు జరపగా ఒకరు గాయపడారు.

తొలుత 300 మంది ఆందోళనకారులు బ్యాంకు ముందు, ఒకబ్యాంకు ఉద్యోగిని దానికి ఎదురుగా వున్న ప్రజాసమితి ఆఫీసులోకి తీసుకువెళ్ళేందుకు ప్రయత్నం చేసినపుడు పోలీసులు లాఠీచార్జి చేశారు.

ఒరిస్సా శాసనసభ వాయిదా

భువనేశ్వర్, ఏప్రిల్ 17

ఒరిస్సా శాసనసభ బడ్జెట్ సమావేశాన్ని శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ హరిహరి బహినిపతి నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు నేడు ప్రకటించారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడలో 17 వ తేదీ అత్యధిక ఉష్ణోగ్రత 102 2 ఫారన్‌హీట్ డిగ్రీలు.

తాజా వార్త

ఆర్.టి.సి. ఉద్యోగుల కరువుభత్యం పెంపు

ఫిబ్రవరి 1 నుండి అమలు

హైదరాబాద్, ఏప్రిల్ 17

ఆంధ్రప్రదేశ్ ఆర్. టి సి ఉద్యోగులకు పెంచబడిన కరువు భత్యం ఫిబ్రవరి ఒకటవ తేదీనుండి చెల్లించబడుతుంది

రు. 90 ల నుండి రు 532 లోపు మూలవేతనంగల ఆర్. టి సి ఉద్యోగులకు కరువుభత్యం రు. 8ల నుండి రు. 11 పెంచబడుతుంది.

ప్రత్యేక తెలంగాణావల్ల రాగల దుష్పరిణామాలు

భువనగిరి సభలో శ్రీ రావి నారాయణరెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 17

ప్రత్యేక తెలంగాణా వాదులకు ఏదైనా ఒక ప్రణాళికగాని, పథకంగాని వున్నదా? అని ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావి నారాయణరెడ్డి 16 వ తేదీన భువనగిరిలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో సూటిగా ప్రశ్నించారు

రాబోయే పరిణామాల గురించి ఆలోచించకుండా రాష్ట్రాన్నివిభజించాలంటూఉద్రేకాలు, వైషమ్యాలురెచ్చగొట్టినంత మాత్రాన ఉపయ

కాశీపూర్ కాల్పులకు సంబంధించి 4 గురు అధికార్లపై కేసులు

రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

కలకత్తా, ఏప్రిల్ 16

కాశీపూర్ ఆయుధాల ఫ్యాక్టరీలో భద్రత దళాలు జరిపిన కాల్పుల సందర్భంగా అరెస్టయిన 4 గురు సివిల్ అధికారులపై కోర్టులో కేసులు పెట్టడానికి పశ్చిమ బెంగాల్ మంత్రి వర్గం నేడు నిర్ణయించింది

ఈ విషయంపై కేంద్రం నియమించే దర్యాప్తు కమిషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలా లేదా అనే విషయంపై మంత్రి వర్గం నిర్ణయం తీసుకోవడంగాని, తర్కించడం గాని జరగలేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

కాశీపూర్ పరిణామాలపై ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు సమర్పించిన నివేదికను మంత్రి వర్గం ఆమోదించింది.

కాల్పులపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపించలేదనడం వాస్తవం కాదని శ్రీ జ్యోతిబాసు చెప్పారు

కాల్పులు జరిగిన రోజుననే దక్షిణాసియా కార్యదర్శికి టెలిఫోన్‌లో తెలియజేయడం జరిగిందని, మరునటి రోజున నివేదికను, ఏప్రిల్ 11 వ తేదీన వివరమైన నివేదికను కేంద్రానికి పంపడం జరిగిందని ఆయన అన్నారు.

కేంద్రమంత్రివర్గ ఉపసంఘం సమావేశం

కలకత్తాలోని కేంద్ర ప్రభుత్వ సంస్థలలో కార్మికుల అలజడిని గురించి కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నేడు సమీక్షించింది.

అలజడిని సృష్టించే శక్తులకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు సమర్థవంతంగా లేవని ఉపసంఘం అభిప్రాయపడింది

ఈ విషయమై బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీతో చర్చించాలని నిర్ణయించింది.

EDUCATIONAL

ACCOUNT TEST (ANDHRA PRADESH) for Special & Departmental Tests, Summaries & Previous Years Questions / Answers Available.

Prospectus Free. Apply to
ACCOUNT TEST INSTITUTE,
Egmore, MADRAS - 8

కరువు బాధితులకు సాధ్యమైనసాయం

తమిళనాడు ప్రజలకు ప్రధాని వాగ్దానం

మదురాంతకం (చెంగల్పట్టు జిల్లా), ఏప్రిల్ 17

కరువును ఎదుర్కొనటంలో తమిళనాడు ప్రజలకు సాధ్యమయినంత మేరకు కేంద్రం సాయం చేస్తుందని ప్రధాని ఇందిరాగాంధి నేడిక్కడ చెప్పారు.

తరిత్రలో ప్రప్రథమంగా ఎండిపోయిన మదురాంతకం చెరువు గట్టున జరిగిన ఒక సభలో వాగ్దానం చేశారు

నైరుతి, ఈశాన్య రుతుపవనాలు లేకపోవటంవల్ల మదురాంతకం తాలూకాలో 8 గ్రామాలకు, 27 00 ఎకరాలకు నీటిని అందించే ఈచెరువు పూర్తిగా ఎండిపోయింది

మద్రాసు - మదురాంతకం మార్గంలోని 50 మైళ్ళ పొడవున, వర్షాభావంవల్ల ఏర్పడిన పరిస్థితిని ప్రధాని చూశారు. ఎండిపోయిన బావులను నూతులను సందర్శించారు

తమిళనాడు కరువు గురించి వివిధపార్టీల నాయకులు, పార్లమెంటు సభ్యులు తనకి చెప్పారని, అయినా స్వయంగా చూడ్డానికి వచ్చానని ఆమె అన్నారు.

షెడ్యూల్ తరగతులకు రిజర్వుడు స్థానాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

పార్లమెంటులోను, శాసనసభలలోను షెడ్యూలుకులాలకు, జాతులకు సీట్లను రిజర్వు చేసే కాలాన్ని మరొక 10 ఏండ్లపాటు పొడిగించాలని నేడు జరిగిన కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం సమావేశం అభిప్రాయపడింది.

ఈ విషయమై బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీతో చర్చించాలని నిర్ణయించింది.

రిజర్వేషన్ కాలం 1970 జనవరితో ముగియనున్నది. రిజర్వేషన్ కాలాన్ని పొడిగించనిచో రిజర్వుడు నియోజకవర్గాలు ప్రాతిపదికపై మర్యాంతర ఎన్నికలు జరపడం సాధ్యంకాదు.

ఉపసంఘం సిఫారుచ్చిన్నట్లు ఈ సమస్యను త్వరలో మంత్రివర్గం పరిశీలిస్తుందని భావించబడుతున్నది.

రిజర్వేషన్ పొడిగింపును మంత్రివర్గం ఆమోదించిన అనంతరం రాజ్యాంగానికి సవరణ తీర్మానాన్ని తీసుకువస్తారు. ఈసారి రిజర్వేషన్‌ను పొడిగిస్తే రెండవ పర్యాయం అవుతుంది. 1960 జనవరిలో ముగిసిన కాలాన్ని రాజ్యాంగ సవరణ ద్వారా ఏడేండ్ల పాటు పొడిగించారు

అజ్ఞాతనాగాలతో రాజీకోసం పునరాలోచన

ముఖ్యమంత్రి వివరణ

కలకత్తా ఏప్రిల్ 16

శిక్షణ పొందడానికి ఆయుధాలు తెచ్చుకోవడానికి చైనా వెళ్ళిన అజ్ఞాత నాగాలతో పాటు హెచ్చుమంది నాగాలు భారత ప్రభుత్వంతో పరిష్కార మార్గం కోరుతున్నారని నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ హాకీషే సమా నేడిక్కడ చెప్పారు.

జాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీ వెళుతూ దారిలో శ్రీ సమా యిక్కడ ఆగారు. దండం విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ హెచ్చుమంది అజ్ఞాత నాగాలను ప్రభుత్వం అరెస్టు చేసేటప్పటికి విద్రోహ నాగాల వెన్ను విరిగిపోయిందని అన్నారు

రాజీకోసం వారిప్పుడు తాపత్రయ పడుతున్నారు. చైనాలో శిక్షణపొంది చైనా ఆయుధాలతో నాగాలాండ్‌లో ప్రవేశించిన 24 మంది అజ్ఞాత నాగాలు భద్రత దళాలకు చిక్కిపోవడం రాజీ మార్గంలో భాగమేనని ఆయన చెప్పారు.

శంకరాచార్యపై చర్యకు డిమాండ్

షెడ్యూల్ కులాలకుచెందిన 30 మంది ఎం. పి. లచే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

హరిజనులపై పూరీ శంకరాచార్య చేసిన వ్యాఖ్యానంపై తర్వ తీసుకునే విషయమై పార్లమెంటులోని వివిధ పార్టీలకు చెందిన, షెడ్యూల్ కులాలకు చెందిన 30 మంది సభ్యులు ప్రధానితో చర్చించడానికి నిర్ణయించారు.

శంకరాచార్యపై కొద్దిరోజులలో కేసులు పెట్టాలనే అభిప్రాయం వెలువెత్తుతున్నాయి. అది జరగకపోతే పార్లమెంటులో సభ్యులు ఈ విషయాన్ని ప్రస్తావనకు తీసుకువస్తారు.

పాట్నాలో శంకరాచార్య చేసిన ప్రసంగంపై తర్వ తీసుకోడానికి బీహారుప్రభుత్వం విఫలమైంది అలాగే కేంద్రప్రభుత్వంకూడా శంకరాచార్య ఇటీవల ఢిల్లీకి వచ్చినప్పుడు కూడా తర్వతీసుకోడానికి విఫలమైంది

పాత్రికేయుల సమాఖ్య వార్షిక మహాసభ

భోపాల్, ఏప్రిల్ 17

అఖిలభారత పాత్రికేయుల సమాఖ్య 14 వ మహాసభ ఏప్రిల్ 19 20, 21 తేదీల్లో భోపాల్‌లో జరుగుతుంది

వేతనబోర్డు సిఫారసుల అమలు గురించి ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించుతారు.

నేషనల్ హెరాల్డ్ సంపాదకుడు శ్రీ ఎమ్. చలపతిరావు మహాసభను ప్రారంభిస్తారు. లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ భాడిల్కార్ ప్రధాన అతిథిగా సమావేశానికి వస్తారు.

భారతదేశంలో రైల్వేలప్రగతి

డా॥ రాంసుభాగ్‌సింగ్‌వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

రైళ్ల సకాలంలో రాకపోకలు జరిగేటట్లు, ప్రయాణీకుల సౌకర్యాలు చక్కగా జరిగేటట్లు చూడవలసిందిగా కేంద్ర రైల్వేల మంత్రి డా॥ రాంసుభాగ్ సింగ్ రైల్వే ఉద్యోగులను నేడు అడిగారు

భారత రైల్వేల 116 వ వార్షికోత్సవ సందర్భంగా రేడియోలో ప్రసంగిస్తూడాక్టరు సింగ్ రైల్వేలను ఉపయోగించుకొనే వారు రైల్వేలు తమ బాధ్యతలను నిర్వర్తించడం లేదనుకోరాదని అన్నారు

ప్రయాణీకులకు తగిన సౌకర్యాలు చేయడానికి రైల్వే ఉద్యోగులు తమ శాయశక్తులా కృషి చేస్తారని ఆయన తన ఆశాభావాన్ని ప్రకటించాడు

భారతదేశంలోని మొదటి రైలు 1853 ఏప్రిల్ 16 న బొంబాయినుండి థానాకుగు 33 కి మీ. దూరంలో ప్రయాణించినట్లు ఆయన చెప్పారు.

నేడు 59 వేల కి మీ పొడవున రైల్వే రహదారులున్నాయి 62 లక్షల ప్రయాణీకులను రోజూ మోసుకొని పోతున్నాయి

గూడ్సుబళ్లు 5 50 లక్షలటన్నుల వస్తువులను రవాణా చేస్తున్నాయి

68-69 లో రైల్వేల ఆదాయం రు. 902 కోట్లు 13 లక్షల మందికి ఉద్యోగవసతి జరుపుతోంది 3 లక్షలమంది కాంట్రాక్టు ఉద్యోగులను పొందారని శ్రీ సింగ్ చెప్పారు

ఆకాశవాణి సలహా కమిటీని ఏర్పాటు చేసిన తీరుపై విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

కలకత్తాలోని ఆకాశవాణి కార్యక్రమాల సలహాకమిటీని ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ ఏర్పాటు చేసిన తీరు పట్ల పశ్చిమ బెంగాల్ సమాచార మంత్రి శ్రీ జ్యోతి భట్టాచార్య తన అసంతృప్తిని వ్యక్తం చేశారు

కేంద్ర సమాచార ప్రసార మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హాతో చర్చలు జరిపిన సందర్భంగా ఆయనపై విధంగా అన్నారు

కమిటీని ఏర్పాటు చేయబోయే ముందు రాష్ట్ర ప్రభుత్వానికి లాంఛన ప్రాయంగా కూడా తెలపలేదని ఆయన చెప్పారు

చర్చల అనంతరం శ్రీ భట్టాచార్య పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆ విషయం పరిశీలనలో నున్నదని యింకా తుది నిర్ణయం తీసుకోలేదని శ్రీ సిన్హా తన కుంఠిత పూర్వక సమాధానం మిచ్చారని అన్నారు.

బనాస్కాంత నియోజకవర్గంలో తీవ్ర పోటీ

వలసపూర్, ఏప్రిల్ 17

బనాస్కాంత పార్లమెంటరీ నియోజకవర్గంలో కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్ కె పాటిల్, స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ మనూభాయి ఆమర్‌లకు మధ్య పోటీ తీవ్రంగా వుంది శ్రీ ఎస్. కె పాటిల్‌కు ఉన ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ మద్దతు వుంది.

శ్రీమనూభాయి బొంబాయిలో పేరుపొందిన పారిశ్రామికవేత్త, గత సార్వత్రికఎన్నికలలో ఎన్నికైనా, సుప్రీంకోర్టు తీర్పుతో ఆయన ఎన్నిక చెల్లనేరదని తీర్పు యిచ్చింది

వామపక్షాల మద్దతుతో ఇండిపెండెంటు అభ్యర్థిగా శ్రీ హిమాన్ సిన్హాకూడా పోటీ చేస్తున్నారు గత సార్వత్రిక ఎన్నికలలోవలె ఈసారికూడా ఇక్కడ ముక్కోణపు పోటీ వుంది

శ్రీ పాటిల్‌కు ఎలాగైనా గెలిపించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెసు కార్యకర్తలు తమ ప్రచారాన్ని ఉధృతం చేశారు గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ ఇటీవల ఈ నియోజకవర్గంలో పర్యటించారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పటాభాయిపాటూడా ఇక్కడ పర్యటించారు

కేరళ ఉగ్రవాదుల సమన్వయ కమిటీ రద్దు

ఎన్నికలనుబహిష్కరించాలనేవిషయంలోవిభేదాల ఫలితం

తిరువనంతపురం, ఏప్రిల్ 17

సిద్ధాంత విభేదాల కారణంగా కేరళ ఉగ్రవాద కమ్యూనిస్టుల సమన్వయ కమిటీ రద్దు చేయబడింది

శ్రీ కె పి. ఆర్ గోపాలన్ వర్గానికి, కోవల రామదాస్ వర్గానికి మధ్య వచ్చిన విభేదాల కారణంగా కమిటీ రద్దు అయినట్లు ఉగ్రవాదుల ప్రతినిధి చెప్పారు.

ఎన్నికలను బహిష్కరించాలనే నిర్ణయాన్ని శ్రీ కె. ఏ. ఆర్. గోపాలన్ వర్గం తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఫలితంగా ఎన్నికలను బహిష్కరించాలనే వారితో రాష్ట్రంలో ఒక అర్గనైజింగ్ కమిటీని వేయాలని ఉగ్రవాద నాయకులు నిర్ణయించారు.

గోపాలన్‌ను, ఆయన సహచరులను కామ్రేడ్స్‌గానే చూస్తామని అయితే వారికి సమన్వయ కమిటీలో స్థానం వుండదని ఉగ్రవాదుల ప్రతినిధి అన్నారు

అఖిలభారత స్థాయిలో మరో ఉగ్రవాదుల సమన్వయ కమిటీ

శ్రీ నాగిరెడ్డి ప్రయత్నాలు

తిరువనంతపురం, ఏప్రిల్ 17

అఖిల భారత స్థాయిలో ప్రత్యేక ఉగ్రవాదుల సమన్వయ కమిటీ ఏర్పాటు చేసేందుకు ఆంధ్ర ఉగ్రవాద నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి కేరళలో ఏప్రిల్ 19 నుండి రెండు రోజులపాటు పర్యటిస్తారు.

ప్రస్తుతం కలకత్తాలో వున్న ఉగ్రవాదుల సమన్వయ కమిటీకి పోటీగా మరో అఖిల భారత ఉగ్రవాదుల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసేందుకు గల అవకాశంపై శ్రీ నాగిరెడ్డి కేరళ ఉగ్రవాద నాయకులతో చర్చలు జరుపుతారు

మలబార్ ఉగ్రవాద నాయకుడు శ్రీ కె. ఏ ఆర్ గోపాలన్‌తో శ్రీ నాగిరెడ్డి యిటీవల చర్చలు జరిపారు శ్రీ నాగిరెడ్డి ఏప్రిల్ 19 వ తేదీ నాడికి కొచ్చిన్ చేరుకొని తరువాత కన్నూరులో జరిగే ఉగ్రవాదుల మహాసభలో పాల్గొంటారు

కలకత్తాలోని అఖిలభారత ఉగ్రవాదుల సమన్వయకమిటీ ఆంధ్రప్రదేశ్ ఉగ్రవాదుల కమిటీ గుర్తించిన యిటీవల రద్దు చేసిన విషయం పాఠకులకు విదితమే అందువలన పోటీ అఖిలభారత ఉగ్రవాదుల సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలని శ్రీ నాగిరెడ్డి ప్రయత్నిస్తున్నారు ఇందుకు శ్రీ కె పి ఆర్ గోపాలన్ శ్రీ నాగిరెడ్డిని ఆహ్వానిస్తున్నట్లుగా తెలుస్తోంది

రాష్ట్ర స్థాయిలో కేరళ ఉగ్రవాదులు ఏర్పాటు చేసుకున్న సమన్వయ కమిటీ ఎన్నికలపట్ల అనుసరించవలసిన విధానంపై చీలిపోయారు.

శ్రీ కె పి ఆర్ గోపాలన్ నాయకత్వం క్రిందవున్న ఉగ్రవాదులు ఎన్నికలను బహిష్కరణ ఎత్తుగడలో భాగంగా మాత్రమే జరగాలని వాదిస్తున్నారు. శ్రీ కోవల రామదాసు నాయకత్వం క్రింద వున్న ఉగ్రవాదులు ఎన్నికల బహిష్కరణ సిద్ధాంత పరమైనదిగా వుండాలని వాదిస్తున్నారు.

టీచర్ల వర్క్‌షాప్‌లో అమెరికా శాంతిదళాల నీచ ప్రవర్తన

దర్యాప్తుకై డిమాండ్

హైదరాబాదు, ఏప్రిల్ 16

అమెరికా శాంతి దళాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వర్క్‌షాపుపై సమగ్ర విచారణ జరపాలని శాసనమండలి సభ్యులు, 'తెలుగువిద్యార్థి' పత్రిక సంపాదకులు శ్రీ కె కోటేశ్వరరావు నేడొక ప్రకటనలో కోరారు

ఈ వర్క్‌షాపులో శిక్షణ పొందేవారిపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు అమెరికా పెత్తందారీతనం, ప్రమోషన్లలో ఎత్తుపాటు చూపిస్తున్నారు అని ఆయన తెలిపారు

వైస్రాయ్ లో బోరనాతక్షణం పొందిన పట్టభద్రులైన ఉపాధ్యాయులను చేర్చుకోవలసిన ఈ వర్క్‌షాపులోకి బోధన అనుభవంలేని పట్టభద్రులను ఎట్టభద్రులు కానివారిని అనుమతిస్తున్నారు. రిపాయ్‌మెంటల్ ఆదేశాలున్నప్పటికి ఈ వర్క్‌షాపులపై అమెరికా శాంతి దళాల కార్యకర్తలు పూర్తి ఆధిపత్యం వహిస్తున్నారు. ఈ వర్క్ షాపులను సరిచేయడానికి ప్రభుత్వం శ్రద్ధచూపకపోతే వర్క్‌షాపులకు ఎంపికైన ఉపాధ్యాయులు తమకున్న స్వయం కారణాల వలన వర్క్‌షాపులలో పాల్గొనడంలేదని ఆయన అన్నారు.

కొద్దిలో ప్రాణాపాయం తప్పించుకున్న శ్రీ సుఖాడియా

జైపూర్, ఏప్రిల్ 17

ఉదయపూర్‌కు తూర్పుగా 40 మైళ్ళ దూరంలోవున్న రాజపురాయకడం పీసం గనులలోకి 300 మీటర్ల లోతుకు వెళ్ళగా ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి అయిపోయిన రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా కొద్దిలో గండం తప్పించుకున్నారు.

శ్రీ సుఖాడియా వెంట శాసనసభ స్పీకర్ శ్రీ నిరంజన్‌నాథ్ ఆచార్య కూడా వున్నారు.

హిందూ పత్రికపై జ్యోతిర్మయిబాసు కేసు

కలకత్తా, ఏప్రిల్ 16

హిందూ పత్రికలో ఫిబ్రవరి 20 వ తేదీన ఎత్తిన పశ్చిమ బెంగాల్‌లో భద్రతా రాహిత్య సృష్టికోసమార్క్సిస్టులవిజయవంతులయ్యారు అనేకోక్తిక్రింద ప్రచురించిన విషయం తమ పార్టీకి అవమానకరమని భయాందోళనలను కలిగించే ఉద్దేశంలో ప్రచురించారని మార్క్సిస్టుపార్టీ పార్లమెంటు సభ్యులు శ్రీ జ్యోతిర్మయిబాసు కలకత్తా చీఫ్‌ప్రసిడెన్సీ మెజిస్ట్రేటు కోర్టులో పెట్టినకేసు సందర్భంగా హిందూ పత్రిక సంపాదకులు శ్రీ జి. కస్తూరి. మేనేజింగ్ సంపాదకులు శ్రీ జి. నరసింహన్ నేడు కోర్టుకు హాజరయ్యారు

హిందూపత్రిక స్థానిక ప్రతినిధి శ్రీయువరదాచారికూడా కోర్టుకు హాజరయ్యాడు. వీరందరినీ వ్యక్తిగత పూచీపై విడుదలచేశారు జూన్ 6వ తేదీన విచారణ జరుగుతుంది

బెంగాల్‌పట్ల కేంద్రం సహాయ నిరాకరణ

శ్రీ జ్యోతిబాసువిమర్శ

కలకత్తా, ఏప్రిల్ 17

తమ రాష్ట్రంపట్ల కేంద్రం సహాయ నిరాకరణ దోరణి అవలంబించిందని ఎత్తిచూపి బెంగాల్ డిప్యూటీముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నేడిక్కడ ఆరోపించారు

ఈ నెల 8వ తేదీన కాశీపూర్ ఆయుధాల ఫ్యాక్టరీలో కార్మికులపై మొదట తుపాకి కాల్పులు ప్రారంభించిన సుగ్గురు సిపాయిలను అప్పగించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరానని శ్రీ జ్యోతిబాసు పత్రికా విలేకర్ల సభ వేళలో పేర్కొన్నారు కాగా ఇంతవరకు ఈ విషయంపై ఎటువంటివర్తమానగకపోగా కాశీపూర్ ఆయుధ ఫ్యాక్టరీలో వున్న నలుగురు సివిల్ అధికారులను తమకు అప్పగించవలసిందిగా సైనికాధికారులు పాల్గొన్నారు మేజిస్ట్రేట్‌ను కోరారని. ఆ మేజిస్ట్రేట్ ఏమిచేస్తారో వేచిచూడవల్సి వుందని ఆయన పేర్కొన్నారు

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు అమలులో వైఫల్యం

లోక్ సభలో వివిధ పార్టీ సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు సమకూర్చటంలోవైఫల్యం జరిగినందుకు నేడు లోక్ సభలో అన్ని పార్టీలకు చెందిన సభ్యులు తమ తీవ్ర ఆందోళనవ్యక్తపరిచారు

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను అమలుజరిపే విషయం రాష్ట్ర ప్రభుత్వాలకు చెందినదని కేంద్ర ఆర్థిక స్టేట్ మంత్రి శ్రీ భగత్ అభిప్రాయపడ్డారు కేంద్ర పరిధిలో వున్న వ్యవసాయ కార్మికుల విషయాన్ని మాత్రమే కేంద్రం బాధ్యతవహించగలదని ఆయన తెలిపారు

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు పట్టుబెట్టేటట్లుగా రాష్ట్రప్రభుత్వాలకు సత్వర జెప్పాలని అనేకమంది సభ్యులు చేసిన డిమాండుకు కార్మికమంత్రి శ్రీ హాతీ సమాధానం చెబుతూ వ్యవసాయ కార్మికులకు సంబంధించిన ఈ సమస్యను పరిశీలించవలసి వుంటుందన్నారు

వివిధ వ్యవసాయ ఉత్పత్తులకు వ్యవసాయ మంత్రిత్వశాఖ నిర్ణీత ధరలు నిర్ణయించినట్లుగానే, వ్యవసాయ కార్మికులకు కూడా కనీస వేతనాలను నిర్ణయించాలని శ్రీ ఎన్. జి. రంగా సూచించారు.

77 వేల టన్నుల న్యూస్‌ప్రింటు దిగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

భారత దేశానికి, అమెరికా, రష్యా, కెనడా దేశాలు 10 కోట్ల రూపాయలు విలువ చేసే 77,350 టన్నుల న్యూస్ ప్రింటును స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఒప్పందం మేరకు సరఫరా చేయబడుతుంది

కెనడా, స్కాండినేవియా దేశాలనుండి రు 3 5 కోట్ల విలువగలిగిన 32 వేల టన్నులు న్యూస్‌ప్రింటును అదనంగా సరఫరా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి స్టేట్ ట్రేడ్ కార్పొరేషన్‌దగ్గర రు 12 72 లక్షల న్యూస్‌ప్రింటు నిలువయున్నది.

కార్పొరేషన్ తరఫున న్యూస్‌ప్రింటు ప్రతినిధివర్గ మొకటి జెకోస్లావేకియా, పోలెండు దేశాలను సందర్శించింది

భారతదేశంలో తయారయే కాగితం ఎగుమతి చేయటానికి కార్పొరేషన్ బాగా కృషి చేస్తున్నది

ఆస్ట్రేలియా, బ్రిటేరియాలకు భారత దేశం రు. 20 లక్షల కాగితాన్ని ఎగుమతి చేయడానికి చర్చలు ప్రారంభమయ్యాయి.

రు. 41 5 లక్షల విలువ గలిగిన ఉక్కుగొట్టాలను న్యూజిలాండ్‌కు ఎగుమతి చేసేందుకు కార్పొరేషన్ అంగీకరించింది,

మానవ కేశాలను ఎగుమతి చేయడంలో కార్పొరేషన్ తన ఎగుమతి విధానాన్ని కొనసాగిస్తున్నది, 68-69 లో రు. 7 కోట్ల విగ్గులను ఎగుమతి చేయడం జరిగింది

కాని ఇదివరలో రు 4 కోట్ల విగ్గులనే ఎగుమతి చేయడానికి అందనా వేయబడింది.

67-68 లో రు 74 లక్షల రైల్వే విడి విభాగాలను ఎగుమతిచేయగా 68-69 లో అది 9 రెట్లు పెరిగి రు. 9 52 కోట్లు సంపాదించిపెట్టాయి.

సోషలిస్టు దేశాలతో వాణిజ్యం

(1 వ పేజీ తరువాయి)

త్వరితంగా పెరుగుచున్నదని, ప్రస్తుతం సోవియట్ దేశాలు రు. 500 కోట్లు మేరకు వాణిజ్యాన్ని చేస్తున్నాయని అన్నారు.

సోషలిస్టు దేశాలతో ఎగుమతి దిగుమతి దరలు పరస్పరంగాను లాభసాటిగాను వున్నాయని శ్రీ భగత్ అన్నారు.

సోషలిస్టు దేశాలతో సంబంధాలు నెలకొల్పుకోవాలనే భారతదేశం ప్రయత్నిస్తుందని అన్నారు

ఎగుమతులకు సంబంధించి విదేశీ సహకారాన్ని, సాంప్రదాయేతర వస్తువులకు మాత్రమే పరిమితం చేయటం జరుగుతుందని ఆయన హామీనిచ్చారు.

సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటు కిటుకులు తెలియని విషయాలలో మాత్రమే ఈ విదేశీ సహకారాన్ని తీసుకోవటం జరుగుతుందని అన్నారు. కొత్త మార్కెటులోకి ప్రవేశించే అవకాశాలు వుంటే యిటువంటి పద్ధతిని అనుసరించటం జరుగుతుందని అన్నారు.

ప్రభుత్వం ప్రస్తుతం వున్న వాణిజ్య విధానాలనే వచ్చే సంవత్సరంలో కూడ అమలు చేయనున్నదని, శ్రీ భగత్ అన్నారు. విదేశ వాణిజ్యంలో పెరుగుదల ప్రోత్సహకరంగా వున్నదని అన్నారు. ఈసంవత్సరానికి మొత్తం రు. 1238 7 కోట్ల మేరకు ఎగుమతులు జరిగినాయని అన్నారు. దిగుమతులు రు. 1781 కోట్ల నుండి రు 16 కోట్లకు తగ్గాయని తెలియచేశారు

మాజీ సైనిక కుటుంబాలకు పునరావాసం

జనరల్ కరియప్ప విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఏప్రిల్

[illegible] ఎచ్చున్నకరళక్తులు మాజీ [illegible] జీవితాలలో ప్రవేశించాలని రాష్ట్రపతి సంపాదించాలని ప్రయత్నిస్తాయని భారత మాజీ సైనికాధికారుల సంస్థ అధ్యక్షులు జనరల్ ఎ. ఎం. కరియప్ప నిన్న ఇక్కడ ఆరోపించారు

భద్రాచలానికి భూగర్భ శాస్త్రజ్ఞుల పయనం

హైదరాబాదు, ఏప్రిల్ 17

ఇటీవల భద్రాచలంలో సంభవించిన భూకంపం పరిశీలనను ఎదుర్కొంటేందుకు భూగర్భ శాస్త్రజ్ఞుల బృందం ఒకటి అక్కడకు వెళ్ళినట్లు భూగర్భ పరిశోధక శాఖ సహాయ డైరెక్టరు జనరల్ శ్రీ కరుణాకరన్ నేడిక్కడ చెప్పారు

భూకంపనానికి సహజ సిద్ధమైన కంపన కేంద్రం ఎక్కడవుందో తెలుసుకునేందుకు యీ పరిశోధనలు ఉపయోగపడతాయి ఆంతేకాకుండా రాబోయే కాలంలో ఆ ప్రాంతంలో ఏవైనా ప్రాజెక్టులు కట్టదలిస్తే భూకంపన సంభవించేప్రమాదం అస్థంలో ఉందికాబట్టి ప్రాజెక్టు నిర్మాణం మీనుకోవటం హెచ్చరించడానికి రిక్టరుస్థాయికంటే అధికంకూడా పరిశోధన అవసరమని యు ఎన్ ఐ తో మాట్లాడుతూ శ్రీకరుణాకరన్ చెప్పారు.

ఆసియా దేశాల అభివృద్ధికి జపాన్ సాయం

సింగపూర్, ఏప్రిల్ 17

రాబోయే 5 ఏండ్లలో ఆసియా దేశాల అభివృద్ధికి సహాయాన్ని రెట్టింపు చేస్తూ, ఆసియా ఆర్థికాభివృద్ధి సంస్థ మండలిలో జపాన్ నిర్ణయించింది. ఆసియా ప్రాంతంలోని అభివృద్ధిచెందుతున్న దేశాలను తనకు ఆర్థిక సహకారం పెరగడానికి జపాన్ యీ నిర్ణయం తీసికొంది

30 దేశాలనుండి 400 మంది పాల్గొన్న యీ సమావేశంలో జపాన్ ఆర్థిక, సాంకేతిక వ్యవహారాల మంత్రి శ్రీ షిరో మాట్లాడుతూ 1967 లో 530 మిలియన్ డాలర్ల సహాయాన్ని యీ సంస్థకు అందజేసినట్లు ప్రకటించాడు. రాబోయే కాలంలో దాని రెట్టింపు చేయబడుతుందని ఆయన అన్నాడు

జపాన్ ప్రధానమంత్రి శ్రీ ఇషాక్ ప్రకటన సుదహరిస్తూ శ్రీ క్విటో జపాన్ దేశం ఆసియా అభివృద్ధి దేశాలకు యీ క్రింది సౌకర్యాలు కల్గిస్తుందని చెప్పారు.

1 అభివృద్ధి చెందుతున్న దేశాల వద్ద నుండి తయారైన, తయారుగాని వస్తువుల దిగుమతి చేసికొనుట.

2. అభివృద్ధి చెందుతున్న ఆసియాదేశాలకు వ్యవసాయ సదుపాయాలకోసం 200 లక్షల డాలర్లను జపాన్ సమకూర్చుతుంది.

3. ఆసియా ప్రాంతాలకు జపాన్ కుటుంబ నియంత్రణ నిపుణులను పంపడం.

బీహార్ ముఖ్యమంత్రి ఇంటిపై రాళ్లు

పాట్నా, ఏప్రిల్ 17

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ హరిహరసింగ్ యింటిపై నేడు కొంతమంది విద్యార్థులు రాళ్ళు విసిరారు

యూనివర్సిటీ ఉపాధ్యాయులవల్లనే సామ్యవాదిగా ప్రదర్శన జరిపిన విద్యార్థులు. ముఖ్యమంత్రి ఇంటి గేటువద్ద శ్రీహరిహరసింగ్‌ను లోపలికిపోనీయకుండా అడ్డుగానుంచున్నారు. తరువాత పోలీసులువచ్చి వారినిచెదరగొట్టారు. ఈ సందర్భంగా 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ కృష్ణమీనన్‌పై జనసంఘ్ అక్కసు

కలకత్తా, ఏప్రిల్ 17

బెంగాల్ ప్రజలు ఐక్యసంఘటన ప్రభుత్వ పాలనను తవిచూస్తున్నారని, మిడ్నపూర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు జరిగే ఉప ఎన్నికలలో ప్రజలు తమ తీర్పు యీ విషయాన్ని తెలియజేసే అవకాశం వస్తుందని, బెంగాల్‌లోని జాతీయ, ప్రజాతంత్రశక్తులు శ్రీ కృష్ణమీనన్‌ను తప్పక ఓడించగలవని జనసంఘ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత పార్లమెంటు సభ్యులు శ్రీ బలరాజ్ మధోక్ నేడిక్కడ వ్యాఖ్యానించారు.

ఐక్యసంఘటన నిర్వహించిన బెంగాల్ బంద్ బెంగాల్ ప్రజలను తప్పుదోవను పట్టించేదిలా వుందని పేర్కొన్నారు.

అంతర్జాతీయ అణువిజ్ఞాన మార్పిడి

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

వచ్చే సంవత్సరం అంతర్జాతీయ అణు సమాచార మార్పిడి పద్ధతిని ప్రవేశపెట్టడానికి వియన్నాలోని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నిర్విరామంగా కృషిచేస్తోంది

ప్రపంచంలో అణు విజ్ఞాన సాహిత్యాన్ని కంప్యూటర్ ప్రాతిపదికపై ఒక క్రమపద్ధతితో అట్టేపుంచి ప్రపంచంలోని శాస్త్రజ్ఞులందరికీ లభించేట్టు చెయ్యడానికి ఒక పథకాన్ని అంతర్జాతీయ అణుశక్తిసంస్థ గవర్నర్లబోర్డు యిటీవల దృఢీకరించింది.

ప్రత్యేకించి వర్ధమాన దేశాలలో అణుశక్తిలో అభివృద్ధికి సహాయం వుండేందుకు ప్రముఖకార్యక్రమంగా తయారు చెయ్యబడింది ప్రపంచంలో అణుశక్తికి సంబంధించి సమాచారంపై ప్రతిరోజు సుమారు 250 పత్రికాసాలు పుస్తకాలు లేక ఇతర రూపాలు ప్రచురించబడుతున్నాయి

తమతమ దేశాలలో కొత్త అంశాలపై పరిశోధనజరిగిన గ్రంథాలను గురించి తెలియచేయవలసిందిగా అంతర్జాతీయఅణుసమాచార విధానసంస్థలోని సభ్యదేశాలను అడుగుతుంది

'శక

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్య ఆందోళనావశ్యకత

పిల్లలమర్రి గ్రామం ఉభయ కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తల సంయుక్త ప్రకటన

సూర్యాపేట, ఏప్రిల్ 17

ఆంధ్రప్రజల సమైక్యతద్వారానే కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దెదింపి, విశాలాంధ్రలో ప్రజా రాజ్యాన్ని స్థాపించడం సుగమం అవుతుందనీ, దానికోసం తెలుగుజాతి యావత్తూ ఐక్యంగా ఆందోళనజరిపి విజయాన్ని సాధించాలని కోరుతూ నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకాకు చెందిన పిల్లలమర్రి గ్రామంనుండి ఉభయ కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు నేడొక సంయుక్త ప్రకటన చేశారు.

శ్రీ పి. జానకిరామయ్య (కమ్యూనిస్టు), శ్రీ పి. రామనాథ్ రెడ్డి (కమ్యూనిస్టు-మార్క్సిస్టు) లు చేసిన సంయుక్త ప్రకటనలో యిలా వుంది:

ఎన్నో త్యాగాలుచేసి, ఎంతో మంది తెలంగాణా వీరులు రక్తాన్ని చిందించిన పలితంగా నిరంకుశ నైజాం నవాబు మట్టికరిచాడు. ఆయన పెంపుడు కుక్కలైన జమీందార్లు, జాగీర్దారులు తోకముడిచారు. అనాడు ముక్కోటి ఆంధ్రులంతా ఏకమై విశాలాంధ్రలో ప్రజారాజ్యాన్ని స్థాపించాలనే కమ్యూనిస్టుపార్టీ యిచ్చిన పిలుపు తెలుగు ప్రజలను ఉత్తేజపర్చింది.

ప్రజలకిచ్చిన వాగ్దానాలను మంటగలిపిన కాంగ్రెస్ పాలకులు

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల అడుగుజాడల్లో నడిచేకాంగ్రెసుపాలకులుభాషాప్రయుక్తరాష్ట్రాలను ఏర్పరచడానికి ఇచ్ఛగించకుండా జాతీయోద్యమంలో ప్రజలకు పంచిన వాగ్దానాలను మంటగలిపారు. కాళోజీవరకు శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణంతోపాటుగా మరికొంతమంది తెలుగువీరులు చిందించిన రక్తబలిదానంతో ముక్కచెక్కలైవున్న తెలుగుజాతి అంతా ఏకమై విశాలాంధ్రను సాధించుకున్నాం కాని యింకా ప్రజారాజ్యాన్ని సాధించాల్సివుంది.

ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని లేవదీసిన స్వార్థపరశక్తులు

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన అభివృద్ధి నిరోధక కాంగ్రెసుప్రభుత్వం తన 12 ఏండ్ల పరిపాలనలో తెలంగాణా ప్రజలకిచ్చిన హామీలను అమలుజరుపని కారణంగా ప్రజల అవిశ్వాసానికి, కోపానికి పాత్రురాలయింది. దీన్ని ఆసరాగా తీసుకొని ఇప్పుడు తోకలు తెగిన కాంగ్రెసు మంత్రులు నూతనంగా మంత్రిపదవులకోసం అర్రులు చాచిన పదవీ వ్యామోహపరులు, అభివృద్ధి నిరోధకశక్తుల్లాగా, పెత్తందార్లు, వీరికితోడుగా గుజరాత్ పెట్టుబడిదార్లూ ఏకమై ఆంధ్ర జాతిని చీల్చి తెలంగాణాను స్థావరంగా ఏర్పరచుకొని తమ విధానాలను తిరిగి కొనసాగించేందుకు ప్రత్యేక తెలంగాణా వినాదాన్ని లేవదీశారు.

తెలుగుజాతికి ఏర్పడిన ఈ ప్రమాద పరిస్థితిలో సిద్ధాంతవివాదాలపై చీలిపోయిన ఉభయ కమ్యూనిస్టుపార్టీ నాయకులు తమ విభేదాలను ప్రక్కకుపెట్టి తెలుగు ప్రజల సమైక్యతకోసం కలసి పనిచేయ బూనుకోవడం ఎంతో ముదావహం. అనాడు విశాలాంధ్ర సాధించడానికోసం ముక్తకంఠంగా వినపడిన విధంగానే నేడు ఆంధ్రప్రదేశ్ యావత్తు ఐక్యతా వినాదాన్ని సాధించి అభివృద్ధి నిరోధక కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దెదించి విశాలాంధ్ర లా ప్రజారాజ్య స్థాపనకు విజయం కలా మ్రోగించ వలసిందిగా కోరుతున్నాం.

కేరళ, బెంగాల్ ప్రజల ఆదర్శాలను అందుకోవలసిందిగా ఆంధ్ర ప్రజలకు విజ్ఞప్తి గావిస్తున్నాం.

విశాలాంధ్ర సమైక్యతాసదస్సు

తణుకులో

తణుకు ఏప్రిల్ 17

పశ్చిమగోదావరిజిల్లా తణుకులో ఈ నెల 11 వ తేదీ విశాలాంధ్ర సమైక్య సదస్సు జరిగింది. సమావేశమునకు ఎట్టణంలోని లాయర్లు, డాక్టర్లు వివిధ డిపార్టుమెంటులలోనిఉద్యోగులు ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు

అధ్యక్షులు శ్రీ రామారావు పౌరాంభోవన్యాసములో ఈ సదస్సు ఏర్పర్చడం చాల సమయోచితముగా ఉందనీ, ఇటువంటి సదస్సులు యెంత ఎక్కువగా జరిపితే అంత ఉపయోగముగా ఉంటుందనియు, ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ విడిపోయే ప్రమాదము ఏర్పడిందని దానిని నివారించాల్సారు, తెలంగాణా వారిమిగులునిధులకు ఇమకట్టి గాని మరొకవిధంగా గాని తెలంగాణావారికి నమ్మకం కలుగచేసి, కష్టపడి సంపాదించిన విశాలాంధ్రను కాపాడాలని వివరించారు.

తరువాత వివిధ ప్రముఖవ్యక్తులు ప్రజా సంఘాల ప్రతినిధులు మాట్లాడిన తర్వాత బోగాప్రగడ శ్రీ రామారావు డాక్టరు గొట్టుముక్కల సోమరాజు బి యస్ ఆర్, ఆంజనేయులు వి వి యస్ శర్మ (ఎర్రికావిలేకర) కలిపిండి భీమరాజు కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు.

నూజివీడులో 300 బస్తాల ధాన్యం పట్టివేత

నూజివీడు, ఏప్రిల్ 17

కృష్ణాజిల్లా, నూజివీడు రైల్వేస్టేషను సమీపంలో ఈనెల 13 వ తేదీన గుడివాడ గ్రెయిన్ ఎర్చేజింగ్ ఆఫీసరు 8 లారీలను 300 బస్తాల ధాన్యంతో సహా పట్టుకొని నూజివీడు పోలీసుస్టేషను కప్పగించారు

ఈ ధాన్యం కృష్ణాజిల్లా సరిహద్దులు దాటి తెలంగాణా ప్రాంతానికి తరలించబడుతున్నట్లు తెలుస్తూంది

ఇలా ప్రతిరోజు కొన్ని లారీల ధాన్యం తిరువూరు తాలూకా, మల్లేల, కృష్ణారావు పాలెంల మీదుగా తెలంగాణాకు ఎగుమతి చేయడం జరుగుచున్నది ఈ లారీల వారు సాధారణంగా చెక్‌పోస్టుల అధికారుల మద్దతుతో యీ వ్యాపారం చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. ఇలా దొంగ ధాన్యం వ్యాపారం యదేచ్ఛగా జరుగుచున్నందుననే కృష్ణాజిల్లాలో నియంత్రణ ధరలు రోజు రోజుకు పెరిగిపోవుచున్నవి. కనుక ఎటుత్వం గట్టిచర్యలు తీసుకొని ధాన్యంధర పెరుగుదలను నిరోధించవలసిందిగా ప్రజలు కోరుచున్నారు. (ఎ వి.)

తెలంగాణాకు చట్టబద్ధమైన రక్షణలు

ధర్మసాగరం రైతుసంఘం డిమాండు

ధర్మసాగరం, ఏప్రిల్ 17

తెలంగాణాకు చట్టసమ్మతమైన రక్షణలు కలుగజేయాలని వరంగల్‌జిల్లా ధర్మసాగరంగ్రామ రైతుసంఘ కార్యవర్గ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

వరంగల్‌జిల్లా ధర్మసాగరం గ్రామ రైతుసంఘ కార్యవర్గ సమావేశం శ్రీ బంధ వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది కార్యదర్శి శ్రీ వెంకటరెడ్డి సభ్యుల రిపోర్టులపై చర్చల అనంతరం ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా సమావేశం ఆమోదించినది.

మూడు సంవత్సరాల అనావృష్టివలితంగా ఏర్పడిన కడుపు గ్రామములో తీవ్రస్థాయి నందుకున్నది, పశువులకు మేత, మంచినీటి కొరత, చుక్కలంటే ధరలు, రైతులకు ఆర్థిక యిబ్బందులు దినకూలీల ఆగచాట్లు కనినీవీ ఎరుగని విషాద స్థితిలో గ్రామప్రజల బాధలు వున్నవి - కావున వెంటనే ప్రభుత్వం కదిలి, విరివిగా కడుపు పనులు కల్పించాలని, చౌకధాన్యం డిపోను పెట్టి ఎక్కువధరకు సప్లయి చేయాలని, రైతులకు పెద్దఎత్తున అప్పులు మంజూరు చేయాలనీ, మంచినీటి బావులు లోతుత్రవ్వించాలని కరెంటు విరివిగాయిస్తూ మినిమం గ్యారంటీ కొంగించి, గట్టుబాటు పేరుతో రైతులనుండి వసూలు చేస్తున్న అప్పులను అపివేయాలనీ, నెలవారిగా వసూలు చేస్తున్న కరెంటు ఏజీను వాయిదా వేయాలనీ, కోరినారు

సమగ్ర పోతంపాడు నిర్మాణం మినహాయింపులు లేకుండా వెంటనే చేపట్టి పూర్తి చేయాలి

తెలంగాణా మిగులు నిధులు అక్రమంగా దుర్వినియోగం చేసిన కాంగ్రెసు ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్ సమైక్య భావానికి తీవ్రనష్టం కలిగించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇక ఎంత మాత్రం గద్దెమీద ఉండుటకు అర్హతలేదు కావున బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం గద్దె దిగాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలి

పొదిలి తాలూకా కమ్యూనిస్టు సమితి జనరల్ బాడీ తీర్మానం

పొదిలి, ఏప్రిల్ 17

పొదిలి తాలూకా, మంగాపురంలో ఈ నెల 9 వ తేదీన శ్రీ శేషిరెడ్డి అధ్యక్షతన పార్టీ సభ్యుల, సానుభూతిపరుల జనరల్‌బాడీ సమావేశం జరిగింది చుట్టుప్రక్కల గ్రామాల నుండి మొత్తం 73 మంది హాజరయ్యారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సూరా వీరాస్వామిరెడ్డి, జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. తాళిరెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ కాళిరెడ్డి కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న దివాళాకోరు విధానాలను, తెలంగాణా రక్షణల అమలులో పొందిన వైఫల్యాన్ని, కమ్యూనిస్టుపార్టీ వైఖరిని గురించి వివరించారు.

తాలూకాలో నేదేర్పడిన కీకర క్షామపరిస్థితులను పరిష్కారం చేయటలో ప్రభుత్వం విఫలమైందని. కనీసం త్రాగునీటి ఎద్దడి యందు ప్రభుత్వం చర్యలు తీసుకోవటం లేదని కాబట్టి మన ఆందోళనను తీవ్రతరం చేయాలని విజ్ఞప్తి చేశారు

శ్రీ వీరాస్వామిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర సమస్యలను, కడుపును ఈ ప్రభుత్వం ఎరిపక్కరింపలేక పోయిందని, సమస్యల సాధనకై ప్రజాసంఘాలద్వారా తీవ్రంగా పోరాడాలని నొక్కి చెప్పారు.

తెలంగాణా రక్షణలను అమలు జరపటంలో విపలమైన, కాంగ్రెస్ ప్రభుత్వం రాజీనామా యివ్వాలని పొదిలి తాలూకా వి కీకర క్షామ పరిస్థితుల రీత్యా నీటి యెద్దడి తీర్చుటకు రిగ్గును సప్లయి చేయాలని, శిస్తు వసూళ్ళు వాయిదా చేయాలని నాగార్జున సాగర్ కాలువ తవ్వకం ప్రారంభించాలనీ, చౌక డిపోల ద్వారా ధాన్యాన్ని అందించాలని తీర్మానం చేశారు.

ఇస్కస్‌లో స్త్రీల విభాగం ఏర్పాటు

చేబ్రోలులో

చేబ్రోలు ఏప్రిల్ 17

గుంటూరు జిల్లా, చేబ్రోలులో 11 వ తేదీన ఇస్కస్ వారిచే స్త్రీల విభాగమునకు శ్రీ యస్ వాసుదేవ్, ప్రారంభోత్సవము జరిగింది. ఈ సందర్భమున ఇస్కస్ గురించి, రష్యా - భారత్ స్నేహివృద్ధిని గురించి, వీటి అవసరములను గురించి ఉపన్యసించారు. ఇస్కస్ అభివృద్ధి కొరకు త్రమపడవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ఇందుకోసమై సోవియట్ బుస్సు విషయములో ఫోర్-తెరిపరీ నిష్టము ను వేర్పాటు చేశారు.

రష్యన్ క్లాసెస్ బోధన విషయంలో వాసుదేవ్ ఆర్థ్యర్థమున అభివృద్ధి చేయుటకుగాను శ్రద్ధ తీసుకోబడినది యూనివెనేట్ కాలుగల ముట్లూరు, సేరూరు గ్రామములలో త్వరలో ఇస్కస్ స్థానమును ఏర్పాట్లు కావింపబడినవి. వారమునకు ఒక సారి సోవియట్ పుస్తకములు ప్రదర్శించుటకు ఏర్పాట్లు చేశారు. వ్యవసాయ రంగములో పనిచేసే కొంత డబ్బు సంపాదించి పైనున్న ఇస్కస్ కొవ్వీలకు తరిదారా ఎంపుటకు ఏర్పాట్లు పూర్తి అయినవి ఇస్కస్ లైబ్రరీని 5 వేలనుండి 7, వేల పుస్తకముల వరకు వృద్ధి చేశారు.

ఇస్కస్ స్త్రీల విభాగమునకు ప్రెసిడెంటుగా శ్రీమతి సి అనిలక్ష్మి, సెక్రటరీగా పి, స్వర్ణలత ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి ప్రస్తుతం స్త్రీల విభాగంలో 25 మంది సభ్యులు గలరు.

భీమవరం వార్తలు

లారీ ట్రాన్సుపోర్టు వర్కర్సు సమావేశం

భీమవరం లారీ ట్రాన్సుపోర్టు వర్కర్సు యూనియన్ జనరల్‌బాడీ సమావేశం 14 వ తేదీన హైదర్ మెహిద్దీన్ (కస్టోడియన్ ట్రేడ్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ భీమవరం) అధ్యక్షతన జరిగింది.

సభలో కార్మికుల సంప్రదింపుల కమిటీకిని లారీ ఓనర్సు అసోసియేషన్ వారి కమిటీకిని ఈ నెల 11 వ తేదీన జరిగిన, జీతభత్యములు, ఇతర కోర్కెల చర్చలను గూర్చి వివరించుట జరిగింది వర్కర్సు యూనియన్ తరపున సంప్రదింపులు జరిపే కమిటీకి, ఓనర్సుతో ఒక ఒప్పందానికి రావడానికి, ఒక వేళ ఒప్పందం కుదరని పక్షంలో సమ్మె నోటీసు ఇవ్వడానికి ఆ కమిటీకి అధికారాలు ఇస్తూ తీర్మానించడమైంది.

ఇదే సమావేశంలో ప్రత్యేక తెలంగాణా వాదుల అరాచక చర్యలను ఖండించుతూ, ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాడవలసిందిగా కోరారు

రైల్వేస్టేషన్‌కు టెలిఫోన్ కనెక్షన్ పీకివేత

భీమవరం పట్టణ రైల్వే స్టేషన్‌కు టెలిఫోన్ కనెక్షన్ తీసివేశారు

ఇందుమూలంగా పట్టణ ప్రజలు స్టేషను నుండి సమాచారం పొందుటలో బహు ఇబ్బందులకు లోనవుతున్నారు

రైళ్ళ రాకపోకలు - అలస్యంగా రావడాలు సమాచారం తెలుసుకోవడం దుర్లభ మౌతూవుంది కాన వెంటనే రైల్వే స్టేషన్‌కు టెలిఫోన్ కనెక్షన్ ఇచ్చే ఏర్పాట్లు చేయవలసిందిగా ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు.

అంగలూరులో నూటికి నూరుసాళ్లు పన్నులు వసూలు

అంగలూరు, ఏప్రిల్ 14

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా అంగలూరు గ్రామ పంచాయతీ 1968 69 సంవత్సరం పన్నులు మార్చి 31 నాటికి నూటికి నూరుసాళ్ళు వసూలు చేయబడ్డాయి. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పంచాయతీ సిబ్బంది పట్టుదలతో కృషిచేశారు.

చిత్తూరు జిల్లా వార్తలు

తిరుపతి ప్రాచ్య కళాశాల వార్షికోత్సవం

తిరుపతి ఏప్రిల్ 17

తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య విద్యా కళాశాల 85 వ వార్షికోత్సవం కళాశాల ఆవరణలో జరిగింది చిత్తూరుజిల్లా జడ్జి శ్రీ జి ఎస్ కృష్ణ అధ్యక్షతవహించారు

కళాశాల ప్రిన్సిపాలు శ్రీ టి కె.వి.ఎస్. సుదర్శనాచార్యులు కళాశాల నివేదికను సమర్పించారు. 1300 విద్యార్థులలో 500 విద్యార్థులకు ఆంధ్రఎమత్వ ఉపకార వేతనములు పంపిణీచేస్తున్నట్లు చెప్పారు

కేంద్ర ప్రభుత్వం స్కాలర్ షిప్పులు 5 మందికి, మెరిట్ స్కాలర్ షిప్పులు 7 మందికి, హిందీ స్కాలర్‌షిప్పులు 5 మందికి ఇవ్వబడుతున్నట్లు వివరించిరి దేవస్థానం వారు 84 మందికి స్టయిపెండు సౌకర్యం కలిగిస్తున్నారని, 71 మంది సంస్కృత విద్యార్థులకు వుచిత భోజన వసతి కల్పించారని ప్రిన్సిపాలు వివరించిరి.

తిరుపతినుండి ఢిల్లీ యాత్రకు ప్రతినిధి

తిరుపతి. తిరుమల దేవస్థానపు బస్సు రవాణా కార్మిక యూనియన్‌వారు మే 1 వ తేదీన ఢిల్లీ పార్లమెంటుకు సమర్పించనున్న మహా విజ్ఞాపనపత్రములమీద 400 సంతకములు సేకరించి ఆఫీసుకు (ఢిల్లీకి) పంపించారు తమ యూనియన్ తరపున ఒక ప్రతినిధిని ఢిల్లీయాత్రలో పాల్గొనుటకు పంపవలసినట్లు వారు తెలియజేశారు

తిరుపతి దేవస్థానం ఆదాయం

తిరుపతి వేంకటేశ్వర స్వామిదేవాలయం మార్చినెల ఆదాయం రు. 13 88,-999- లు అని దేవస్థానపు అధికారులు తెలియజేశారు

కాళహస్తి బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం

కాళహస్తి ఎట్టణంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం ఇటీవల జరిగింది

జిల్లావిద్యాశాఖాధికారి శ్రీవై కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు

పాఠశాల విడిచిపోతున్న 10, 11 తరగతుల విద్యార్థులకు 8, 9 తరగతుల విద్యార్థులకు పరీక్షలకు సత్రములు సమర్పించబడినవి.

సభాప్రారంభంలో ప్రధానోపాధ్యాయుని శ్రీమతి ప్రభుల్లమణి స్వాగతం చెప్పారు.

సభానంతరం విద్యార్థినులచే నృత్యరూపకములు, ప్రదర్శింపబడినవి.

హరిజనులకు ఇండ్లస్థలాల పంపకం

కాళహస్తి పంచాయతీ సమితి ప్రాంతమగు పొయ్యా గ్రామపంచాయతీలో వంద్రగిరి సబ్‌కలెక్టరు వి. ఆనందరావు సమితి అధ్యక్షులు శ్రీ కె సి రామిరెడ్డి అధ్యక్షతను 48 హరిజన కుటుంబాలకు ఎట్టాలు పంచిపెట్టారు. ఇండ్ల నిర్మాణానికి ఒక్కొక్కకుటుంబమునకు రు. 50/- చొప్పున రు 2250 లు యిచ్చారు.

హరిజనవాడను పైనహాయముతో పెంచి కట్టుటకు సబ్‌కలెక్టరు శంఖుస్థాపన చేశారు. శ్రీయుతులు చిన్న రామిరెడ్డి, జిల్లా సంక్షేమ శాఖాధికారి శ్రీవి. కృష్ణమూర్తి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ యన్. నాయక్య హరిజనుల నేటి ఆర్థిక పరిస్థితులు గురించి. వారికి ప్రభుత్వం పలువిధములుగా చేయు సహాయములు వివరించిరి. మరియు ప్రభుత్వ విధానములకున్న ప్రణాళిక విభజనకు వారి సహాయ సహకారము లందచేయవలెనని కోరిరి.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకి పాలకవర్గ ఎన్నికలు

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు గత 2½ సంవత్సరములుగా స్పెషల్ ఆఫీసరు పాలనలో వున్నది. జిల్లా కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు మరియు స్పెషల్ క్యాటగిరి డిప్యూటి రిజిస్ట్రార్ అయిన శ్రీ అబ్దుల్ కరీంఖాన్‌ను ఎన్నికల అధికారిగా నియమించిరి

నామినేషనులు తీసుకొను గడువు ఈనెల 19. ఉపసంహరణ 21. ఎన్నికలు జరుపు తేదీ 28 గా ఎన్నికల అధికారి ప్రకటించుచున్నారు

ఖమ్మంలో పోలీసు వారి దాష్టీకం

ఆర్. టి. సి. పనివారి కుటుంబాలపై దాడి

ఖమ్మం, ఏప్రిల్ 17

ఖమ్మం పట్టణంలోని రైల్వేస్టేషన్ ఎదురుగావున్న రైల్వే యార్డులో నిర్మించిన ఆర్ టి సి క్వార్టర్స్‌లోనివున్న ఆర్ టి సి ఉద్యోగులు కాపురముంటున్నారు వీరి క్వార్టర్సుకు ఎట్టణ పోలీసు స్టేషనుకు మధ్యలో సిమెంటు స్థంభాలు మాత్రమే హద్దుగా ఏర్పాటై వున్నవి క్వార్టర్సులో నివసిస్తున్న కుటుంబాల మందిపిల్ల కోసం తమకొరకై సమిష్టిగా ఏర్పాటుచేసిన బంపును వచ్చిన స్త్రీలు బయటకు వెళ్ళిన పోలీసు స్టేషన్‌లో వుంటున్న కొంతమంది పోలీసులు వారిని హేళనగా మాట్లాడటం, రాళ్లు రువ్వడం లాంటి రౌడీ చర్యలు గావించడం ఎరిపాటై పోయింది.

ఏప్రిల్ 14వ క్వార్టరు కుటుంబాలలో ఒక పిల్లవాడు మంచినీళ్ళ కొరకు బంపు వద్దకు రాగానే ఎవరో దానిపోయే ఒక స్త్రీని నీవు త్రాగనీయమని, అనవసరంగా తర్కం పెట్టి మనిపోలీసుస్టేషనులోనుంచి ఒకతను బయటకు దాటివచ్చి ఆ పిల్లవాడిని విపరీతంగా తిట్టి కొట్టి వారి పీటిఐక్కీటును లాక్కొని పోలీసు స్టేషన్‌లో పెట్టాడు ఈ విషయం తెలియగానే అప్పట నివసించే ఉద్యోగస్తుల కుటుంబాలవెళ్లి ఇదేమి అన్యాయమని అడుగగానే ఆర్ టి సి క్వార్టర్సుల్లోకోందరు ఆర్ టి సి ఉద్యోగులు కాపురముంటున్నారు వీరి క్వార్టర్సుకు ఎట్టణ పోలీసు స్టేషనుకు మధ్యలో సిమెంటు స్థంభాలు మాత్రమే హద్దుగా ఏర్పాటై వున్నవి క్వార్టర్సులో నివసిస్తున్న కుటుంబాల మందిపిల్ల కోసం తమకొరకై సమిష్టిగా ఏర్పాటుచేసిన బంపును వచ్చిన స్త్రీలు బయటకు వెళ్ళిన పోలీసు స్టేషన్‌లో వుంటున్న కొంతమంది పోలీసులు వారిని హేళనగా మాట్లాడటం, రాళ్లు రువ్వడం లాంటి రౌడీ చర్యలు గావించడం ఎరిపాటై పోయింది.

ఏప్రిల్ 14వ క్వార్టరు కుటుంబాలలో ఒక పిల్లవాడు మంచినీళ్ళ కొరకు బంపు వద్దకు రాగానే ఎవరో దానిపోయే ఒక స్త్రీని నీవు త్రాగనీయమని, అనవసరంగా తర్కం పెట్టి మనిపోలీసుస్టేషనులోనుంచి ఒకతను బయటకు దాటివచ్చి ఆ పిల్లవాడిని విపరీతంగా తిట్టి కొట్టి వారి పీటిఐక్కీటును లాక్కొని పోలీసు స్టేషనుకు తీసుకొనిపోయి పెట్టారు. ఈ విషయం తెలియగానే అప్పట నివసించే ఉద్యోగస్తుల కుటుంబాలవెళ్లి ఇదేమి అన్యాయమని అడుగగానే ఆర్ టి సి క్వార్టర్సులోనివున్న కొంతమంది పోలీసుస్టేషన్‌లోనుండి పోలీసులు వారిని స్త్రీలను నానా దుర్భాషలాడుతూ ఆక్రమంగా తీసుకవచ్చినపీటిఐక్కీటును క్రిందపడేసిబూటు కాళ్ళతో దాన్ని "ఫుట్‌బాల్"లాగా తన్నుతూ నుగ్గునుగ్గు చేశారు.

ఈ విషయం తెలిసిన వెంటనే డ్యూటీలో వున్న ఉద్యోగి, కృష్ణా డివిజన్ ఆర్. టి. సి. యూనియన్ కార్యదర్శి అయిన శ్రీ ఎస్. డి. ఇక్బాల్ పోలీసు స్టేషనుకువెళ్ళి దౌర్జన్యపడులైన పోలీసువారిని మందలించారు, ఆ సమయంలో పోలీసు స్టేషనులో స్థానిక సబ్ ఇన్‌స్పెక్టరు లేనందున మరొక ఉద్యోగితో యీ విషయాన్ని చెప్పి దీనిపై సత్వరమే విచారణ జరిపి పోలీసులు జరుపుకున్న దౌర్జన్యాలను అరికట్టి ఆర్ టి సి కుటుంబాలకు తగిన రక్షణ కల్పించవలసిందిగా ఆయన డి. యస్. పి. కి డిపో మేనేజరుకు, ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్సుపోర్టు యూనియన్ కార్యదర్శికి విజ్ఞప్తి పంపుకున్నారు.

తూ॥గోదావరిజిల్లావార్తలు

రాజమండ్రిలో అల్యూమినియం కార్మికుల నిరుద్యోగం

రాజమండ్రి, ఏప్రిల్ 17

రాజమండ్రి పట్టణంలో వర్సెస్ అయిల్ కొరత ఏర్పడినకారణంగా అల్యూమినియం పరిశ్రమలో ఎనిచేసే వందలాది కార్మికులకు పనులు లేక నిరుద్యోగు లౌతున్నారు. దీనికి కారణం క్రూడాయిలులో ఈ వర్సెస్ అయిలును కలిపి వ్యాపారస్తులు అమ్ముతున్నారని తెలుస్తోంది. క్రూడాయిల్ ధర 160/- వుండగా, వర్సెస్ అయిలు ధర రు. 90/- లోపు అని తెలిసింది

ప్రభుత్వాధికారులు వెంటనే ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొని అల్యూమినియం పరిశ్రమకు వర్సెస్ అయిలు సక్రమ సరఫరా జరిగేలావర్యలు తీసుకోవాలని వ్యాపారస్తులు, కార్మికులు కోరుతున్నారు.

రాజమండ్రిలో సాధారణ ఒకరి మృతి

రాజమండ్రి బ్రాడీపేటకి చెందిన కోమటి వీర్రాజు అనే సుమారు 35 సంవత్సరాల వ్యక్తి ఆదివారంనాడు అతిగా కావుసారాత్రాగిన ఫలితంగా స్పృహతప్పిపోయిన స్థితిలో నిన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పబడినాడు. రాత్రి సుమారు 2 గంటలకు అసుపత్రిలో మరణించాడు.

పట్టణ కమ్యూనిస్టు సమితి సమావేశం

రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టు సమితి జనరల్‌బాడీ సమావేశం ఏప్రిల్ 12 వ తేదీ జె.వి. ఆనంద్ అధ్యక్షతన స్థానికపొట్టి శ్రీరాములు గ్రంథాలయంలో జరిగింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ విశాలాంధ్ర సమైక్యతావసరాన్ని గురించి వివరించారు.

రేడియో

శనివారం ఏప్రిల్ 19

శక 1891 ★ చైత్ర 29

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతమ్. 6.40 అం. వా. 6.45 సూక్తి ముక్తావళి. 6.50 పాలం పనులు. 7.00 తె. వా. 7.15 సంగీతశిక్షణ. దేశభక్తి గేయం. 7.30 పాలవెల్లి. 8.00 హిం. వా. 8.15 అం. వా. 8 30 డి. పార్వతి. 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం - 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 వాద్య బృందం; 1.30 అం. వా. 1.40 పనికి పంటలు. 1.50 తె. వా. 2.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సాయంత్రం. 5.30 డి. పార్వతి. 5.55 స్థానిక ప్రకటనలు. 6.00 అం. వా. 6.05 ప్రాం. వా. 6.15 సంప్రదాయ సంగీతము. 6.30 కల్పలత. 7.00 తె వా; 7.15 పంట సీమలు. 7.45 'సిద్ధిదక్ష' - నాటిక. 8.00 గాంధీజీ రచనలనుండి కొన్నిముక్తాలు. 8.15 రేడియో న్యూస్‌రీల్. 8.25 ప్రాదేశిక సుగం సంగీత్. 8.45 హిం వా. 9.00 అం వా. 9.15 సమస్యా పూరణం. 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమము. 11.00 అం. వా; 11.05 జన గణ మన - ప్రసార సమాప్తి

హైద్రాబాద్ (ఎ)

405 4 మీ (740 కిలోసైకిళ్లు)
62 50 మీ (4800 కిలోసైకిళ్లు)

ఉదయం 6.30 వందేమాతరం, 6.35 భక్తిరంజని, 7.00 తె వా, 7.15 సంగీతశిక్షణ 7.30 నోరి నాగభూషణం - వయొలిన్. 7.45 సంకీర్తనం; 7.55 సూక్తి ముక్తావళి. 8 00 హిం. వా, 8.15 అం. వా, 8.30 పి రిలే 9.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12.30 కార్మికుల కార్యక్రమము. 1.00 ఎమ్ సీతారామానుజాచారి 1.30 అం వా. 1.40 చిత్రసీమ 1.50 తె వా 2 00 వాతావరణ సూచన మీరు కోసం పాటలు 2.30 బాలానందం, 3.00 సమాప్తి.

సాయంత్రం 5.55 ప్రసార విశేషాలు. 6.00 అం వా 6.05 ప్రాం వా 6.15 ఉర్దూలో కార్యక్రమం. (హైద్రాబాద్ కడపటి వార్తలు మాత్రమే). 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7 00 తె వా 7.10 వెలుగునాట 7.30 చిత్రసీమ 7.45 సిద్ధిదక్ష - నాటిక; 8.00 పేక్ హౌస్సెస్ - క్లారినెట్. కె. ఎస్. ఆర్. కృష్ణమోహన్ రావు-మృదంగం, 8.45 హిం. వా (కడపన విశాఖపట్టణాలు మాత్రం). 9.00 అ వా; 9.15 సమస్యాపూరణం. 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం. 11.00 అం. వా; 11.05 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333 3 మీ (900 కిలోసైకిళ్లు)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322 6 మీ. (930 కిలోసైకిళ్లు)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైద్రాబాద్ (బి)

283 మి (1060 కిలోసైకిళ్లు)

ఉదయం: 6 30 వందేమాతరం; 6.40 అం. వా 6.45 సుగం సంగీత్, 7.00 భక్తిసంగీత్. 7.30 సమాప్తి.

మధ్యాహ్నం - 2.00 చిత్రపటే సే. 2.10 ఉ. వా. 2 20 కన్నడములో కార్యక్రమము; 2.45 మరాటీకార్యక్రమము. 3.10 సమాప్తి.

రాత్రి 8.00 శంకరరావు బీజాపూర్‌కర్, 8 15 రేడియో న్యూసరీల్; 8.25 శంకరరావు బీజాపూర్‌కర్. 8 45 హిం. వా 9.00 చిత్రపటే సే. 9 15 ఉ వా. 9.30 ఉర్దూలో కార్యక్రమం. 10.00 పాశ్చాత్య సంగీతం; 10.30 జన గణ మన - ప్రసారి సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలోసైకిళ్లు)

ఉదయం 6.55 వందేమాతరం. మంగళధ్వని. 7.00 తె వా. 7.15 సంగీతమంజరి. గురువాయూరప్పన్ పాడల్ గళ్ 7.30 కవి-బైబి రాజేశ్వరి-గ్రాతం. 8 00 హిం. వా. 8.15 అం వా 8.30 ప్రసారసమాప్తి

(211.3 (మీ 1420 కిలోసైకిళ్లు)

మధ్యాహ్నం 1.00 పాశ్చాత్యసంగీతం. 1.30 అం వా. 1.40 వాద్యగోష్ఠి. 1.50 తె వా. 2.00

గాంధీ శతజయంతి

రాష్ట్ర శాఖలకు కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

అక్టోబరు 2 వ తేదీన గాంధీ శతజయంతి ఉత్సవాలను జరుపుకోవాల్సిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర శాఖలను ఆదేశించింది

ఈ సందర్భంగా గాంధీజీ నిర్మాణించ ప్రయత్నించిన చెరు సంప్రదాయాలను వ్యతిరేకంగా నిర్మాణమైన ప్రజాసౌకర్యాన్ని మేల్కొల్పాలని జాతీయసమితి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నది.

గాంధీజీ ఉపదేశాలైన స్వదేశీ, ఆర్థిక స్వయం పోషకత్వం, జాతీయ గౌరవం యివి అన్నీ నేటి భారత్‌కు ఎంతో అవసరమైనవని తెలిపింది.

NEW LIGHT ON

Counter-revolutionary activities of Mao Tse-Tung and his clique

Peking's Provocation

pp. 12, Rs. 0-10

This is the reproduction of an important article, published in Pravda on March 18, 1969, containing facts about events on the Soviet-Chinese border and throwing new light on the intentions of Mao Tse-Tung and his clique

EXPECTED SOON

MAO TSE-TUNG DOES NOT CARRY FORWARD CULTURAL REVOLUTION BUT ORGANISES COUNTER REVOLUTIONARY PUTSCH

BY WANG MING

Member of the Central Committee of the Communist Party of China, Veteran revolutionary well-known in the international communist movement

Rs 0-10

This is a most important book of current interest, which throws new light on the counter revolutionary activities of Mao Tse – Tung and his clique in the Chinese Communist Party written by a veteran leader of the Communist Party of China

Just Arrived

MAO'S PSEUDO SOCIALISM

V. Celbras pp. 156 Rs. 0-80

Chapters The State Accordi ng to Mao Tse-t ng, CLASSES, Class Struggle and Power, Mao's Anti-Democratic Sentiments and the Military Buresu racy of the Dict atorship etc

BOOK YOUR ORDERS WITH

VISALAANDHRA PUBLISHING HOUSE,

Eluru Road Centre — Vijayawada - 2.

VISALAANDHRA BOOK HOUSE.

Sultan Bazar - Hyderabad.

ADMARK

రాష్ట్ర కాంగ్రెస్ ముఠా తగాదాలు

పాత కక్షలు తీర్చుకోవటానికి తెలంగాణా సమస్య వినియోగం

హైదరాబాద్, ఏప్రిల్ 17

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని ప్రత్యర్థి ముఠాలు తమ పాత కక్షలను తీర్చుకొనడానికి ఎలుకుబడిని పెంచుకోవడానికి తెలంగాణా సమస్యను వినియోగించుకున్నారనే విషయం స్పష్టంగా బహిర్గతమైంది. తాజాగా శ్రీ బ్రహ్మానంద రెడ్డి విశ్వాసాన్ని మాజీముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య బహిరంగంగా తీవ్రమైన పదజాలంతో విమర్శించారు. రాష్ట్ర కాంగ్రెసులోని ముఠాలు తెలంగాణా ఆందోళనకారులతోగాని లేదా వారికివ్యతిరేకమైన శక్తులతోగాని చేతులు కలిపిన పరిణామంగా ఉద్రిక్తత రాష్ట్రంలో అస్థిరత పెరిగాయి.

తెలంగాణా ఆందోళనకు లొత్తైన పునాదులున్నాయని శ్రీ సంజీవయ్య చెప్పిన విషయంఎట్లా రాష్ట్రంలోని అనేకమంది కాంగ్రెసు నాయకులు చిత్తశుద్ధితో ఉన్నారనేది అనుమానాస్పదం

ఢిల్లీ దర్బారులపై శ్రీ బ్రహ్మానందరెడ్డి, తెలంగాణా నాయకులు వ్యక్తం చేసిన విరుద్ధాభిప్రాయాలవల్ల రాష్ట్ర కాంగ్రెసులో కుమ్ములాడుతున్న ముఠాల మధ్య అఘాతం ఇంతకు ముందెన్నడూ లేనంతగా తీవ్రమైంది. శ్రీ బ్రహ్మానంద రెడ్డి విశ్వాసాన్ని కలిగిస్తానని పోజుపెట్టినప్పటికీ ముఠాలమధ్య అఘాతం తీవ్రతరమైంది.

తెలంగాణా కాంగ్రెసునాయకులు, ప్రత్యేకించి డా॥ యం చెన్నారెడ్డి ప్రత్యేక తెలంగాణా ప్రాధమిక సమస్యపై సందిగ్ధమైన వైఖరిని చేపట్టారు అయితే తమ వాస్తవ ఉద్దేశ్యమేమిటో వారికి, వారి అనుయాయులకు తెలుసు. విద్యార్థులు ప్రారంభించిన పోరాటం ఆందోళన నైరాశ్యం పొందిన తెలంగాణా కాంగ్రెసు నాయకుల రాజకీయ నాయకత్వంక్రింద సంఘటితమవుతుందని యిప్పుడు స్పష్టమవుతున్నది.

ఏప్రిల్ 9 వ తేదీన, 15 వ తేదీన అరెస్టయిన తెలంగాణా ప్రజా సమితి సత్యాగ్రహులు కాంగ్రెసు పతాకాలను ధరించడమే అందుకు తగిన రుజువు.

ఢిల్లీ దర్బారులపట్ల అసంతృప్తి పెరుగుతున్న తెలంగాణా కాంగ్రెసు నాయకులు ప్రత్యేక తెలంగాణా ఆందోళనకుయింతవరకుకొరతగా నున్న రాజకీయ నాయకత్వాన్ని సమకూర్చుకొనడానికి తీవ్రప్రయత్నాలు చేయవచ్చును.

ఇప్పటి వరకు ప్రత్యేక తెలంగాణా విద్యార్థి కార్యాచరణ కమిటీ చేతుల్లో ఉన్న నాయకత్వం నెమ్మదిగా కాంగ్రెసు నాయకుల చేతుల్లోకివెళుతున్నది ప్రజల ఉత్సాహం అణగారిపోక మునుపే ప్రజారీకం అసంతృప్తికి తగిన రూపం యివ్వాలని కొందరు కాంగ్రెసు నాయకులు తలంచుతున్నారు

ఆందోళనలోని ప్రత్యేక లక్షణాలు

ఆర్. టి. సి. బస్సులను తగులబెట్టడం ప్రైవేటు కార్లపై రాళ్ళు రువ్వడం. ఆర్. టి. సి. ఉద్యోగులకు నివ్వటింపడం; మంత్రులపై రాళ్ళు టొమాటోలు విసరడం ఈఆందోళనలో పేర్కొన గలిగినముఖ్యమైన లక్షణాలు

విద్యార్థులు, విద్యార్థినులు, బాలికలు పికెటింగు జరిపేపద్ధతితో, సత్యాగ్రహులు ట్రాక్టర్లలోనూ, అద్దె వాహనాలలోనూ విపేధాలను దిక్కరించడానికి ముందుగా నిర్ణయించుకున్న ప్రదేశం వద్దకువచ్చి ప్రతిఘటన లేకుండా నవ్వు మోములతో అరెస్టు కావడం ఒక మరో లక్షణం.

బారికా సత్యాగ్రహులు ట్రాక్టర్లనుంచిదిగి నిషేధాజ్ఞలను దిక్కరించి అరెస్టయిన తర్వాత వారికోసం కాపుకాసి ఉన్న లారీలలో ఎక్కడానికి నిరాకరించి ట్రాక్టర్లు, జీపులకొరకు డిమాండ్ చేయడం సామూహిక ఆందోళనలో మరొక ఆకర్షణీయ అంశం (లారీలలో ఎక్కడం తమ వర్గం స్థాయికి తక్కువని బారికలు బహుశా అనుకొని ఉండవచ్చు)

తెలంగాణా కాంగ్రెసు నాయకులు బహిరంగంగా ఏమైనా చెప్పవచ్చుగాని, ఈ ఆందోళనకు గట్టిగా నాయకత్వం ప్రజా సమితివ్యాప్తా అధికారాన్ని చలాయించగలిగిన కొందరు తెలంగాణా కాంగ్రెసు నాయకుల చేతుల్లో ఉన్నదనేది నిస్సందేహం ఆ మేరకు నాయకత్వంలో విద్యార్థుల పాత్ర క్రమంగా క్షీణిస్తున్నది దీనివలన క్రొత్త ఉద్రిక్తతలు సృష్టికావచ్చును. ఆ సూచనలు యిప్పటికే ఉన్నాయి.

మహారాజశ్రీ గన్నవరం డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O P 4/69

చిలుకూరి రామేంద్రరావు వగైరా

— పిటిషనర్లు

vs

బొప్పన లలితాంబ వగైరా.

— రెస్పాండెంట్లు

లేటు చిల్కూరి సత్యనారాయణగారి కొమ్మ సత్యనారాయణ యివ్వవలసిన ది. 21.1.80 గల నోటుబాకీ విషయమై పిటిషనర్లకు రెస్పాండెంట్లకు పర్సెషన్ పర్టిషిటెట్టు యిప్పించవలసిందిగా దాఖలైన పైనెంబరు పిటిషను ది 3.5 1981 వ తేదీకి వాయిదా వున్నది. కాబట్టి ఆక్షేపణలున్నవారు ఆ రోజున కోర్టుకు హాజరై తెలుపుకొనవచ్చును.

సూరి సర్వభద్రం,

పిటిషనర్ల తరపు అడ్వొకేట్. గన్నవరం.

దెందులూరు - ఏలూరుల మధ్యలో రాజమండ్రికి చెందిన ఒక చిన్నకారు చెట్టుకు గుద్దుకుని పరికంగా కిందపడి మరణించాడు. ఒకరికి గాయాలు తగిలాయి

నేడే మ్యాట్నీతో

బ్రహ్మాండమైన ప్రారంభం!

మక్కాయాత్ర సందర్శనకు అపూర్వ అవకాశం!

రమామహల్ - ఏలూరు

నూరే ఇస్లాం

[ఇస్లాం మతంయొక్క పవిత్రకథ]

దియారే హబీబ్

దిలీప్‌కుమార్ కామెంటరీతో

మక్కా, మదీనా అజ్మేర్, గుల్బర్గా, ఢిల్లీ అజీమియా దేవాలు, పుణ్యక్షేత్రములు చూపిస్తాము.

—ఇంటర్నేషనల్ పిక్చర్స్ రిలీజ్

SUVARNA

అమెరికా విదేశీ సాయంలో కోత

వాషింగ్టన్, ఏప్రిల్ 16

అంతరిక్ష ప్రయోగాలు, విదేశాలకు సహాయం, వ్యవసాయం, రక్షణ వ్యయాన్ని తగ్గిస్తూ 580 కోట్ల డాలర్ల మిగులుతో 1970 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను అమెరికా అధ్యక్షుడు నిక్సన్ రూపొందించారు

మాజీ అధ్యక్షుడు జాన్సన్ పదవినుండి వైదొలుగుతూ ప్రతిపాదించిన 1970 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో నిక్సన్ 400 కోట్ల డాలర్లను కోత పెట్టారు.

జూలై 1 నుండి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో అప్పు రు. 19290 కోట్ల డాలర్లు, ఆదాయం రు. 19870 కోట్ల డాలర్లు వుంటుందని నిక్సన్ బడ్జెట్‌లో అంచనా వేయబడిందని వైట్‌హౌస్ శనివారంనాడు ప్రకటించింది.

580 కోట్ల డాలర్లుమిగులు వుంటుందని అంచనా వేయబడింది. 1951 తదుపరి ఇంత మొత్తం మిగులు అంచనాబడిన తొలి బడ్జెట్టు ఇదే. అమెరికా చరిత్రలో నాల్గవ అత్యధిక మిగులు బడ్జెట్.

400 కోట్ల డాలర్ల కోతలో 110 కోట్ల డాలర్ల రక్షణ వ్యయంలో తగ్గింపబడింది. మిగతాది దేశీయ కార్యక్రమాల నుండి తగ్గింపబడింది.

సికింద్రాబాద్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడుగా డా॥ పి వి మాధవరెడ్డి, కార్యదర్శిగా శ్రీ జాన్సి, ఆంటోని నేడు ఎన్నికైనారు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ - టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: మేడూరి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4.

రాడార్ల ఉత్పత్తికి కొత్త విభాగం

భారత ఎలక్ట్రానిక్స్ పథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ప్రత్యేక తరహా రాడార్లను, మైక్రోవేవ్ పరికరాలను ఉత్పత్తి చెయ్యడానికి ఒక కొత్త యూనిట్‌ను నెలకొల్పేందుకు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఓక పథకాన్ని తయారు చేస్తోంది.

టెలివిజన్ రిసీవర్లను, టెలివిజన్ పిక్చర్ ట్యూబ్‌లను ఉత్పత్తి చెయ్యడానికి నిప్పాన్ ఎలక్ట్రికల్ కంపెనీ (జపాన్ కంపెనీతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ భాగ స్వామ్యపు ఒప్పందం చేసుకుంది 1970 లో టెలివిజన్ పిక్చర్ ట్యూబ్‌ల ఉత్పత్తి ప్రారంభ మౌతుందని భావించబడుతోంది

బెంగుళూరులోని భారత ఎలక్ట్రానిక్స్‌లో 1968 69 లో ఉత్పత్తి మొదలు రు 21 కోట్లు వుంటుందని అంచనా వెయ్యబడింది

రక్షణ మంత్రిత్వ శాఖ ప్రభుత్వరంగ సంస్థల పరికరాల విభాగంలో ప్రత్యేక తరహాకు చెందిన ట్రాన్స్ రిసీవర్లు, ట్రాన్స్ మీటర్లు,రాడార్లు ఉత్పత్తిచేయబడుతున్నాయి రేడియో రిసీవర్లతో బాటు ప్రత్యేక తరహా విడిభాగాలు, వాల్వులు, ట్రాన్సిస్టర్లు వగైరా ఉత్పత్తి అవుతున్నాయి రేడియో రిసీవర్స్ వాల్వులను ఉత్పత్తిచేసే పరిశ్రమ దేశంలో ఇదిఒక్కటే, ఈ సంవత్సరంలోనే ఎక్స్‌రే ట్యూబ్‌లు కూడా ఉత్పత్తి చెయ్యబడతాయి,

రాష్ట్రపతిచే అవార్డుల ప్రదానం

సైనిక, పౌరసిబ్బందికి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

గత రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా 53 మంది సైనికులకు, 7గురు పౌరులకు ప్రకటించిన అవార్డులను రాష్ట్రపతి డాక్టరు జాకీర్‌హుస్సేన్ నేడు బహూకరించారు.

ఈ బహుమతి ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్‌లో జరిగింది

ఈ ఉత్సవానికి, ప్రధాని, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, పౌర, సైనికాధికారి సీనియర్ అధికారులు హాజరైనారు.

కాంగోలో విమాన ప్రమాదం

45 మంది మృతి

కిన్షాసా (కాంగో), ఏప్రిల్ 16

కిన్షాసాకు కొద్దిమైళ్ళ దూరంలో కాంగో నదిపై నేడు ఒక విమానం కూలిపోయింది. అందులోని 42 మంది ప్రయాణీకులు మగ్గురు సిబ్బంది మొత్తం 45 మంది మరణించారని భావించబడుతోంది

హెలికాప్టర్లు, బోట్లు ప్రమాద ప్రదేశానికి చేరుకున్నాయి. కాని ఒక్కరు కూడా రక్షింపబడలేదు

లాగుడుబండి పోలీస్ వేన్ ఢీ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 16

విజయవాడలో తల్లవల్లి బంగళావద్ద నేటి సాయంత్రం 6 గంటల 25 నిమిషాలకు ఒక పోలీస్‌వేన్, ఒకలాగుడు బండినిఢీకొన్నాయి ఆ లాగుడుబండిలో బరువైన ఇనుప చువ్వల కట్ట ఉన్నది. పోలీస్ వేన్ ఢీ కొట్టగానే ఆ బండిని లాగుకొన్న వ్యక్తి బోల్తా పడటంతో ఎదురుగా వస్తున్న సైకిల్‌రిక్షాను ఢీ కొట్టారు. ఆరిక్షాలో ఎవరో దంపతులున్నారు. ఇంతలో పోలీస్‌వ్యాన్ కనిపించకుండా అమితవేగంతో పారిపోయింది ఈసంఘటన కంట్రోలు రూమ్‌కు 50 గజాల దూరంలోనే జరిగింది ఆ వాన్‌లో మప్టీలోను, డ్రస్సులోను ఉన్న కాన్‌స్టేబుల్స్ ఉన్నారు రోడ్ ప్రమాదాలు జరగకుండా కాపాడాల్సిన పోలీసులు ఇట్టి ప్రమాదాలకు తామే కారకులవటం పైగా తప్పించుకు పారిపోవటం పట్ల ఆ ఘటనను చూసిన స్థానికులు ఎంతో ఆశ్చర్యాన్ని ప్రకటిస్తున్నారు.

కాంబోడియాతో అమెరికా దౌత్య సంబంధాలు

నామ్‌ఫెన్ ఏప్రిల్ 16

అమెరికాతో కాంబోడియా దౌత్య సంబంధాలను తిరిగి కొనసాగిస్తుందని కాంబోడియా అధిపతి సిహనౌక్ నేడు ప్రకటించారు.

ప్రస్తుత కాంబోడియా సరిహద్దును అమెరికా గుర్తించిందని దౌత్యస్థాయిలో తప్పుల ద్వారా హింసాత్మక సంఘటనలు జరుగకుండా వున్నదని అయన పత్రికా సమావేశంలో చెప్పారు

అమెరికా ప్రకటన

1963 తరువాత తొలిసారిగా అధికారికంగా కాంబోడియాను గుర్తించినట్లు అమెరికా నేడు ప్రకటించింది

సరిహద్దు సమస్యలను పరిష్కరించుకునేందుకు తాము సిద్ధంగా వున్నామని దక్షిణ వియత్నాం ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది

కృష్ణమీనన్‌చే నామినేషన్ దాఖలు

మిర్జాపూర్, ఏప్రిల్ 16

బెంగాలీ ఐక్య సంఘటన బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా శ్రీ వి కె. కృష్ణ మీనన్ నేడు మిర్జాపూర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి నామినేషన్ దాఖలు చేశారు

మరో యిద్దరు సభ్యులు శ్రీ కృష్ణదాస రాయ్ (కాంగ్రెసు) శ్రీ రిమాజార్జిర్ సజాన్ (ఇండిపెండెంటు)లు కూడ నేడు నామినేషన్ దాఖలు చేశారు.

అవసరమయితే పోలింగ్ మే 11 వ తేదీన జరుగుతుంది.

నాగపూర్‌లో రేషనింగ్ రద్దు

బొంబాయి, ఏప్రిల్ 16

వచ్చే మే ఒకటవ తేదీనుండి షోలాపూర్ నాగపూర్‌లలో తప్పనిసరైన రేషనింగును రద్దు చేస్తున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి పి. నాయక్ నేడు ప్రకటించారు

గుంతకల్‌లో అగ్నిప్రమాదం

గుంతకల్, ఏప్రిల్ 16

గుంతకల్ కోఆపరేటివ్ స్పిన్నింగు మిల్లు కార్మికుల కాలనీలో నిన్న రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు 63 గుడిసెలు కాలిపోయాయి

ప్రమాదంలో కార్మికులు తమ వస్తువులన్నీ కోల్పోయి కట్టుగుడ్డలతో బయట పడ్డారు ఒక కార్మికుడు తన కుమార్తె వివాహం కొరకు కొన్న 2000 రూపాయలు విలువచేసే బట్టలు అగ్ని పాలయ్యాయి

మిల్లు మేనేజిమెంట్ ప్రమాదంలో నష్టపోయినవారికి తోడన పదుపాయాలను కలుగ చేస్తున్నది కాలిపోయిన ప్రతి గుడిసెకు యజమానికి సహాయంగా మేనేజిమెంట్ 50రూపాయిలనులఅంద చేస్తున్నది.

తిరిగి గుడిసెలు నిర్మించుకునేందుకు అవసరమయిన సామగ్రిని ఉచితంగా సరఫరా చేయటం జరుగుతుందని మిల్లు మేనేజర్ విశాలాంధ్ర విలేకరి కిచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశారు ఇటి అవసరాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేసేందుకు డబ్బులను యివ్వటం జరుగుతుందని మేనేజర్ తెలియజేశారు

నిమెంటు, ఆస్బెస్టాస్ రేకులను కొనుగోలు చేసి ఉచితంగా కార్మికులకు యిచ్చేందుకు ప్రభుత్వంవగలనని మేనేజర్ హామీ యిచ్చారు

అగ్ని ప్రమాదం వలన దాదాపు రు 50 వేల వరకు నష్టం జరిగి వుంటుందని అంచనా వేశారు. నష్టపోయిన కార్మికులు ప్రభుత్వ సహాయం కొరకు ఎదురు చూస్తున్నారు

వార్తావ్యతిరేక జర్నలిస్టుల సమస్యలను గూర్చి ప్రభుత్వానికి సలహాలు యిచ్చేందుకు ప్రెస్ సలహా సంఘాన్ని ఏర్పాటు చ్చింది గా గుజరాత్ ప్రభుత్వానికి గుజరాత్ పత్రికల సంఘాలకు సహకార సిఫార్సు చేసింది. ముఖ్యమంత్రి ఈ ప్రతిపాదన పట్ల హర్షాన్ని ప్రకటించారు

తెలంగాణావాదుల దుండగీడుచర్యలు

హైదరాబాదు, ఏప్రిల్ 18

తెలంగాణా ఆందోళన ఉద్యమానికి విరాళం యివ్వలసిందిగా దాదాపు 20 మంది విద్యార్థులు నేడు దక్షిణ మధ్య రైల్వే సెక్షన్‌లోని వికారాబాదు లైనులో వున్న సదాశివపేట రోడ్ స్టేషన్ మాస్టరును డిమాండ్ చేశారు.

ఆ తరువాత అతని క్వార్టరుకు నిప్పంటించారు పెద్ద నష్టమేమీ జరగలేదు.

నిజామాబాద్‌జానకంపేటరైల్వే స్టేషన్‌లో తెలంగాణ తరగతి బోగీకి చెందిన రెండు బెర్తులకు నేడు ఆందోళన చేస్తున్న విద్యార్థులు నిప్పు పెట్టారు

మంటలను కనిపెట్టిన ప్రయాణీకులు అలారం గొలుసులాగి మంటలార్పడంలో గార్డుకు సహాయ పడ్డారని రైలు 38 నిముషాలు అక్కడ ఆగవలసి వచ్చిందని దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో తెలిపినది

కాజీపేటకు సమీపంలోగల హసనపూర్—ఉప్పుగూడ రైల్వే స్టేషన్లమధ్యగల వంతెనను తగలబెట్టే ప్రయత్నంకూడా జరిగింది కాని పెద్ద నష్టమేమీ జరగకుండా రెండు స్లీ పర్లు మాత్రం కాలిపోయాయి.

కాచిగూడా విద్యానగర్ సబర్బన్ రైలుపై దుండగులు రాళ్ళువిసిరారు పలితంగా ఇద్దరు ప్రయాణీకులు గాయపడ్డారు. బొలారం స్టేషన్ సమీపంలోకూడా రాళ్లు విసరబడ్డాయి అయితే ఎవరూ గాయపడలేదు.

భీమదేవరపల్లి పంచాయతీ ఆఫీసు దగ్ధం

కరీంనగర్ జిల్లాలోని భీమ దేవరపల్లి సమితి ఆఫీసు రికార్డును నిన్న 150 మంది ఆందోళనకారులు తగలబెట్టారు. పర్మీషనును కూడా ధ్వంసం చేశారు

మెదక్ జిల్లా లోని సిద్దిపేటలో కూడా ఈ ప్రయత్నమే జరిగింది పోలీసులు లాఠీ ఛార్జిచేసి దుండగులను చెదరగొట్టారు. తత్సంబంధంగా అయిదు అరెస్టులు జరిగాయి

సెక్షన్ 151 ఏ ఆర్ పి సి క్రింద శ్రీయుతులు ఎస్. లక్ష్మిరెడ్డి (ఎం.ఎల్ సి.) విష్ణువర్ధనరెడ్డి (సిటుంబ్లీ ఎంపాయతీసమితి అధ్యక్షులు) కె. రామిరెడ్డి (అడ్వొకేట్)లను అరెస్టుచేసినట్లు మెదక్ జిల్లాలోని వార్తలు అందాయి.

దీనితో యింతవరకు నలుగురు శాసన సభ్యులు ముగ్గురు శాసన మండలి సభ్యులు అరెస్టుఅయినారు

మంత్రుల యిండ్లముందు ధర్నా జరపాలని విద్యార్థికార్యాచరణకమిటీ, తెలంగాణా ప్రజాసమితి తీసుకున్న నిర్ణయం దృష్ట్యా మంత్రుల యిండ్లకు రక్షణ ఏర్పాట్లు చేయబడ్డాయి

ఇక్కడికి 10 మైళ్ళ దూరంలో అల్వాల్‌లో వున్న మాజీమంత్రి శ్రీ లక్ష్మీనర్సయ్య యింటిముందు ఒక విద్యార్థి దళం ధర్నా ప్రారంభించింది వారిని పోలీసులు తక్షణమే అరెస్టుచేశారు శ్రీ లక్ష్మీనర్సయ్యను తప్పులయ ప్రభాని ఆహ్వానించిన విషయం పాఠకులందరికీ విదితమే

శ్రీ బ్రహ్మయ్య ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 18

రాష్ట్ర సమైక్యతా ప్రయోజనాల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ నాయకత్వం [illegible] రావాలని శాసనమండలి మాజీ ఛైర్మన్ శ్రీ గొట్టుపాటి బ్రహ్మయ్య నేడు విజయవాడలో విలేకరుల సమావేశంలో ప్రకటించారు

భారత సాంఘిక శాస్త్ర పరిశోధన మండలి

డాక్టర్ గాడ్గిల్ ఛైర్మనుగా నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

ప్రణాళికా బద్ధమైన జాతీయాభివృద్ధికి, దేశంలో సాంఘిక శాస్త్రాల పరిశోధనలో సమన్వయానికి వీలుగా డాక్టర్ ఆర్ గాడ్గిల్ ఛైర్మన్‌గా భారత సాంఘిక శాస్త్ర పరిశోధనామండలి నొకదానిని ఏర్పాటుచేయడం జరిగిందని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ నిన్న ప్రకటించింది

ఈ పరిశోధన మండలి స్వయం ప్రతిపత్తి సంస్థగా వుండాలని ప్రణాళికా సంఘం కమిటీ సిఫారసు చేసింది ఈ కమిటీకి కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి కె ఆర్ వి రావు ఛైర్మన్, దేశంలో సాంఘిక శాస్త్రాలలో జరుగుతున్న పరిశోధనా తీరుపై పరిశీలన జరిపే నిమిత్తం ప్రణాళికా సంఘం ఈ కమిటీని ఏర్పాటు చేసింది

ప్రణాళికా సంఘం డిప్యూటీ ఛైర్మన్‌తో బాటు ఈ పరిశోధన మండలిలో యూనివర్సిటీ (గ్రాంట్) కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డి ఎస్ కొఠారీ, బొంబాయి విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్ ఎం, ఎల్. దంత్వాలా సభ్యులున్నారు

ఈ మండలికి ఛైర్మన్ ఎనిమిది సంవత్సరాలు సభ్యులు ఎనిమిది సంవత్సరాలు వుంటుంది

సాంఘిక శాస్త్ర పరిశోధనాభివృద్ధిని సమీక్షిస్తుంది పరిశోధన కార్యక్రమాలను నిర్వహించి వీటికి కావలసిన నిధులను పరిశోధన మండలి సమకూర్చుతుంది, సాంఘిక శాస్త్ర పరిశోధనలను ప్రచురించడానికి నిధులు మంజూరు చేస్తుంది కొన్ని జర్నల్స్‌ను సీరియాడికల్స్‌ను ప్రచురిస్తుంది పరిశోధన చేసే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అవార్డులు ఇస్తుంది

రాజస్థాన్‌లో నరబలి కేసు మాఫీ యత్నం

పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

జైపూర్, ఏప్రిల్ 18

రాజస్థాన్‌లోని టాంక్ జిల్లా ఆకోరియా గ్రామంలో జరిగిన నరబలిని మాఫీ చేయడానికి అక్కడి మంషాద్ అలీ అనే సబ్ ఇన్‌స్పెక్టర్ చూస్తున్నాడని, అతను ఒక విందితునివద్ద తీసుకున్న సంవత్సరంగాడు 1200 గుండ్లాడని గ్రామస్థులు ఆ సబ్‌ఇన్‌స్పెక్టర్‌పై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేశారు. ఆరోపణలు రుజువై ఇన్‌ఇన్‌స్పెక్టర్ సస్పెండ్ అయ్యాడు.

భజాంగ్ అనే ఒక వడ్రంగిని గోకలిమి అనే వ్యక్తి చాముండి ఆలయంలో నరబలి ఇచ్చాడు.

రాజస్థాన్‌లో ఈ విధంగా నరబలి జరగడం ఇది రెండవసారి

జనసంఘంలో తీవ్ర విభేదాలు

రానున్న మహాసభలో రచ్చకెక్కే సూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 17

ఈనెల 25 వ తేదీన జరగనున్న జనసంఘ మహాసభలో ఆర్ యస్. యస్ వర్గానికి, రెండో వర్గానికి మధ్య తీవ్ర పర్యవసాన జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి

మధ్యంతర ఎన్నికల అనంతరం ఇరు వర్గాల మధ్య పర్యవసాన తీవ్రరూపం దరించింది పార్టీ నిబంధనావళిలో మార్పుల గురించి రానున్న మహాసభలో ప్రధానంగా తర్కం జరిగే సూచన లున్నాయి ఈ అంశంమీదనే విభేదాలు బాగా ఉన్నాయి

మధ్యంతర ఎన్నికల్లో పార్టీ ఎదుర్కొన్న గురించి కార్యవర్గం రూపొందించిన నివేదిక మహాసభ ముందుకువస్తుంది ఈవిషయంలో కూడా ఉభయ వర్గాల మధ్య తీవ్ర విభేదాలున్నాయి.

పార్టీ నిర్మాణ వ్యవహారాలు చూచేవారిని మంత్రి పదవులకు ఎంపికచేయడం వల్ల యు పి లో పార్టీ ఓటమికి ప్రధానకారణమని ఆర్ ఎస్ ఎస్ వర్గం అంటున్నది

ఆర్. యస్. యస్ వర్గం సంకుచిత దృక్పథం ఓటమికి కారణమని రెండో వర్గం అంటున్నది వరుణ్‌సింగ్‌తో ఎన్నికల ఒప్పందం కుదరకపోవడానికి ఆర్ యస్ యస్, వారి సంకుచిత ధోరణే కారణమని వీరంటున్నారు

యు. పి. లో జరగనుంది కీలకమైన మధ్య ప్రదేశ్ అనేకమంది జనసంఘ సభ్యులు పార్టీ వదిలిపోవటం పంజాబ్‌లో అకాలీ - జనసంఘాల ఐక్య సంఘటనలో తగాదాలు పెరగటం, వారన్నింటివల్ల పార్టీకార్యకర్తల్లో నిరుత్సాహం ఏర్పడుతున్నది

జనసంఘంలోని రెండు వర్గాలు పార్టీ వ్యూహం, నిర్మాణంలో మార్పులు రావాలని కోరుతున్నా అవి ఎలాగుండాలనే విషయంలో తీవ్ర విభేదాలున్నాయి

పార్టీయంత్రాంగంమీద ఆర్ యస్ యస్ పెత్తనాన్ని తగ్గించడంతోపాటు కార్యకవర్గం మధ్యతరగతి ఉద్యోగుల్లో పార్టీ ఎలాకుదురేదో పెంచుకోవాలే స్థిరమైన వుండాలని ఒకవర్గం అభిప్రాయపడుతున్నది

పెట్రోలుబంక్‌లో దౌర్జన్యం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 18

విజయవాడలో వున్న ముత్తాబ వద్ద నున్న పెట్రోలుబంక్ రోడ్ నేటి తెల్లవారుఝామున కొత్త గుండా ప్రాంతంలో ఎవరో నలుగురు దుండగులు ప్రవేశించి పెట్రోలు పోయించుకుని బంక్‌లోని, గుమస్తా డబ్బులు అడుగగా అతణ్ణి కొట్టి వెళ్ళిపోయారని తెలియవచ్చింది వారు బంక్‌నుండి 400 రూపాయలను దొంగిలించారని కూడా తెలియవస్తున్నది

21 మంది బీహార్ ఉపాధ్యాయుల అరెస్టు

పాట్నా ఏప్రిల్ 16

పాట్నా యూనివర్సిటీకి చెందిన 21మంది ఉపాధ్యాయులను పనిచాలకుండా ముందు ఉద్యోగం చేస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు బీహార్ యూనివర్సిటీఉపాధ్యాయులు నిరవధిక సమ్మె ప్రారంభించి 3 రోజులయింది

ఈ రోజు అరెస్టుతో యిప్పటివరకు అరెస్టయిన ఉపాధ్యాయుల సంఖ్య 111 కు పెరిగింది.

రాష్ట్రపతి పాలనకై శ్రీ వాజ్‌పాయ్ విజ్ఞప్తి

హైదరాబాదు ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్‌లో తక్షణమే రాష్ట్రపతి పాలన కలిగించాలని, తెలంగాణా సమస్యను ఒక విధంగానగాని, లేదా మరొక విధంగానగాని ప్రజలు నిర్ణయించుకొనేందుకు వీలుగా 6 నెలల అనంతరం మధ్యంతర ఎన్నికలు జరపాలని జనసంఘ నాయకులు శ్రీ ఎ బి వాజ్‌పాయ్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో కోరారు.

శ్రీకాకుళం జిల్లాలో అగ్నిప్రమాదం : 600 యిళ్లు దహనం

హైదరాబాదు ఏప్రిల్ 18

నిన్న శ్రీకాకుళంజిల్లాలోని కోనవరంలో సంభవించిన అగ్నిప్రమాదంలో మూడు వరకు పత్రాలు నమోదవ నశించిపోయింది.

ఈ ప్రమాదంలో 600 పూరిళ్ళు కాలిపోయినట్లు నేడిక్కడికి అందిన అధికార వర్తమానంద్వారా తెలియవచ్చింది.

విదేశీ వాణిజ్యం జాతీయానికి డిమాండ్

లోక్‌సభలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

విదేశీ వాణిజ్యాన్ని పూర్తిగా జాతీయం గావించాల్సిందిగా నేటి లోక్‌సభలో వామపక్ష సభ్యులంతా డిమాండ్ చేశారు

ఎగుమతులయ్యే వరకుల నాణ్యత సమయమైగట్టి అజమాయిషీ అవసరకత ఎంతైనా ఉందని ఎడమపక్ష సభ్యులు విజ్ఞప్తి చేశారు

విదేశీ వాణిజ్యం పరపాలన డిమాండ్ పద్దుపై చర్చలో పాల్గొంటూ సభ్యులు పై డిమాండ్ గావించారు. మంత్రి శ్రీనాథ్ ఈ చర్చకు రేపు సమాధానం చెబుతారు

ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గాకు కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గాకుకు విదేశీ మార్కెట్ల విషయమై సహాయం గావించేందుకు ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ అవసరమని కాంగ్రెస్ సభ్యులు శ్రీ సూర్యనారాయణ మంత్రి దృష్టికి తెచ్చారు

శ్రీ దామోదరం అనే సభ్యుడు మాట్లాడుతూ దిగుమతులను మరింత కోతపెట్టడానికి అవకాశం ఉందనీ,వీలైనంత తక్కువ మరియు వస్తువులనే దిగుమతి చేసుకోవటానికి యత్నించాలనీ అన్నారు.

భారత్ ఇంజనీరింగ్ సంస్థను దేశ యాంత్రిక అవసరాలలో 80 శాతం మేరకు తీర్చగలదనీ, అందులో వాటిలో 37 పరిశ్రమలు మూతబడి ఉన్నాయని వాటిని తెరిపించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలనీ ఆయన అన్నారు

భారత్-పాక్‌ల సన్నిహితావశ్యకత

ఇరాక్ రాజు ఉద్ఘాటన

బొంబాయి ఏప్రిల్ 17

జాతీయాభివృద్ధి జాతీయ రక్షణవిషయంలో భారత - పాకిస్తాన్‌లు పరస్పరం సహకరించుకోవాలనే ప్రగాఢ వాంఛను ఇరాక్ రాజు షూన్‌షా వెలిబుచ్చారు. ఈ సహకార సాధనకు ఇబ్బందులుగానీ, భవిష్యత్‌లో కానీ అవరమయితే తనవంతు కర్తవ్యం నేరవేర్చటానికి సిద్ధంగా వున్నానని అన్నారు

బొంబాయికి చెందిన ఒక ఆంగ్ల దినపత్రికకు ఆయన ఒక ఇంటర్వ్యూ యిస్తూ ఇటీవల పాక్ పరిణామాలు గురించి ప్రస్తావించుతూ దేశం విచ్ఛిన్నం గాకుండా పోవాలంటే అయూబ్‌ఖాన్ రాజీనామా చేయటం మినహా గత్యంతరం లేదని. యాహ్యాఖాన్ అధికారంలోకి రావటం పాకిస్తాన్‌కో మహా, భారతదేశానికి కూడా మేలేనని అన్నారు.

పాక్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటం తన అభిమతంకాదనీ, కాని పాక్ మిత్రులుగా యాహ్యాఖాన్‌కు తానుకొన్ని సలహాలు యివ్వకోరుతున్నానని అనీతి నిర్మూలనకు యాహ్యాఖాన్ తిరుగుబాటు పోరాటం జరపాలని అన్నారు

దేశ ప్రజల్లో అత్యధిక సంఖ్యాకులయిన జన సామాన్యం అభివృద్ధికి శ్రద్ధవహించాలని ధనికులు యింకా ఉబేలుపడ్డ అవకాశం యివ్వరాదని అన్నారు

తూర్పు పాకిస్తాన్‌లో జరిగినటువంటి తిరుగుబాటు పాకిస్తాన్‌కు వ్యాపించితే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదని షహన్‌షా హెచ్చరించారు

తూర్పుబెంగాల్ పాకిస్తాన్ నుంచి దూరమయితే దాని ప్రభావం పశ్చిమ పాకిస్తాన్ మీద ఎక్కువగానుండు అటువంటి పరిణామం వల్ల ప్రయోజనం పొందేది చైనా యేనని అన్నారు.

అందువల్ల భారత - పాక్‌ల సన్నిహితం కావాలని తద్వారా ఇరు దేశాలు శత్రుదళాలే, అసియాఖండపరిధి మేలుకూర్చిన వారవుతారని చెప్పారు

గీత కార్మికుల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

1968 శేషం గీత కార్మికుల సంక్షేమ నిధుల బిల్లుకు గీత కార్మికుల సంక్షేమ నిధి పథకం కల్పిస్తూ భారత రాష్ట్రపతి తన ఆమోదముద్ర వేశారు

ఇప్పుడు సబ్బులలో శ్రీమంత శృంగార తిలకం లక్స్





హిందూస్. LTD. 324 H-140 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్టమైన ఉత్పత్తి

సిగరెట్లు త్రాగేవారు అనేక లక్షల మంది తృప్తి చెందడానికి కారణమేమిటి ?



చార్మినార్ రుచియే దీనికి కారణమన్నది విదితమే!



చార్మినార్ సిగరెట్లు త్రాగే (లక్షలాది) మేము సిగరెట్లులో ప్రత్యేకతమ ఆశిస్తాము ఆ ప్రత్యేకతయే చార్మినార్ మంచి మాట లలించేది—రుచి

ప్రత్యేక రకమైన పొగాకులను జాగ్రత్తగా సంపాదించి అమరవర్జితాలైన నిపుణులు అతి జాగ్రత్తగా సమ్మిశ్రితం చేసిన పొగాకులతోనే చార్మినార్ సిగరెట్లకు అంత కమ్మని రుచి వచ్చింది

దాను చార్మినార్‌కు అరుచి వుంది, సంతృప్తి పొందిన లక్షలాది చార్మినార్‌నే త్రాగి ఆనందిస్తారు

30 పైసలకు 10

చార్మినార్ రుచియే అది ఇండియాలోకెల్లా ఎక్కువగా అమ్ముడు పోయే సిగరెట్ల కావడానికి కారణం.

VSC-C-2 TEL

విశాలాంధ్ర

1969 ఏప్రిల్ 18 శుక్రవారం

మద్యనిషేధం ఫార్ము

మద్యపాన నిషేధం గాంధీజీ ప్రారంభించిన నిర్మాణ కార్యక్రమంలో ఒక ముఖ్యాంశమైనమాట నిజం ఆరోగ్యరీత్యాను, నైతికంగా కూడా పరిత్యజించవలసిన వ్యసనాలలో మద్యపానం ఒకటి అనే విషయంలోనూ సందేహం లేదు.

కాని ప్రభుత్వం చట్టరీత్యా మద్యనిషేధాన్ని అమలు జరపడం ద్వారా ఈ పరివర్తన రాగలదా అనేదే ప్రశ్న. అలా సాధ్యంకాదు అని ఇతర దేశాల అనుభవమూ మనదేశంలో గత రెండు దశాబ్దాల అనుభవం కూడా చాటి చెబుతున్నది.

కనుకనే మద్యనిషేధచట్టాన్ని రద్దు చేయాలని, సుప్రసిద్ధ గాంధేయవాది ఐన శ్రీ జె బి కృపలానీ లోక్‌సభలో ఘంటాపథంగా చెప్పాడు.

కాంగ్రెసు నాయకులలో నూటికి తొంభై మంది మనస్సులో ఈ అభిప్రాయంతో ఏకీభవిస్తారు. కాని పైకి అనరు. అలా అంటే, ఏ మురార్జీయో, లేక మరొకరో లేచి "నీవు గాంధీజీ సిద్ధాంతాలకు ద్రోహం చేస్తున్నావని" ఆరోపిస్తాడేమో అని భయం. ప్రతి ఒక్క రాజకీయ సమస్యను, మురా తగాదాల పరిధిలో మాత్రమే ఆలోచించి, పరిష్కరించే స్థితికి కాంగ్రెసు నాయకత్వం నేడు దిగజారిపోయింది.

సమస్య బాగోగులపై ఆలోచించి, అవసరమైతే కాలదోషం పట్టిన తమ పూర్వపు సిద్ధాంతాలను త్రోసిపుచ్చగల నిజాయితీ కాంగ్రెసు నాయకత్వానికి ఏనాడో నశించింది.

కాని కాంగ్రెసు నాయకత్వంయొక్క సిద్ధాంత, రాద్ధాంత గుంజాటనలకు, దేశ ఆర్థిక వ్యవస్థను బలిచేయరాదు కనుకనే ప్రతిపక్ష పార్టీలన్నీ మద్యపాన నిషేధ ఫార్ములను రద్దుచేయవలసిందిగా ఏకగ్రీవంగా కోరుతున్నాయి.

నిరర్థకమైన ఈ ప్రయోగం ఫలితంగా ప్రభుత్వానికి ఆదాయం తగ్గిపోతున్నది దొంగ సారా తయారీ విశ్వరూపం ధరిస్తున్నది. మద్య నిషేధశాఖ, అవినీతికి, లంచగొండితనానికి మారుపేరైంది అనారోగ్యకరమైన కల్తీ కాపుసారా తాగి, పెక్కు సందర్భాలలో పేదప్రజలు ప్రాణ హానిని కొనితెచ్చుకుంటున్నారు.

కనుక రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలనుండే మద్యపాన నిషేధం' అనే అంశాన్ని తొలగించవలసిందిగా శ్రీ కృపలానీ చేసిన సూచన పూర్తిగా సరైనది.

ఆదేశ సూత్రాలలో పై ప్రస్తావన ఉన్నంతకాలం, మద్య నిషేధ చట్టాన్ని సవరించదలచుకున్న రాష్ట్రాలు అనేక డొంక తిరుగుడు మార్గాలు అవలంబించవలసి వస్తున్నది. ఆచరణ సాధ్యం కాని, ఆదేశ సూత్రాలను రాజ్యాంగంలో పొందుపరచటం, రాజ్యాంగ చట్టాని కుండవలసిన పవిత్రతను కాపాడే పద్ధతికాదు. అపహాస్యం చేయటమే అవుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమస్య మరీ విడ్డూరంగా తయారైంది. తెలంగాణా ప్రాంతంలో మద్యనిషేధం లేదు. ఆంధ్ర ప్రాంతంలో ఉంది. ఇందువలన కలుగుతున్న ఇతర అనర్థాలతో పాటు, ఆంధ్రప్రాంత ఆదాయం తగ్గిపోయింది తెలంగాణా మిగులు నిల్వల లోటును పూడ్చటమనే ప్రత్యక్ష సమస్య నేడు ఆంధ్ర ప్రభుత్వాన్ని ఎదుర్కొంటున్నది.

ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధ ఫార్ములు ఇంతటితో స్వస్తి చెప్పడం, ఈ లోటును పూడ్చటానికి తోడ్పడే తక్షణ చర్యలలో ఒకటి.

మిగులునిధుల లోటును పూడుస్తానని పదే పదే ప్రకటనలు చేసే బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం కనీసం ఈ ఒక్క చర్యనైనా సత్వరమే ఎందుకు చేయరాదు?

యాహ్యాఖాన్ సైనిక పాలనలో పాకిస్తాన్ రాజకీయ పార్టీలు

పాకిస్తాన్ అభివృద్ధి నిరోధక శక్తులు, విదేశీపెట్టుబడులతోనూ, యాహ్యాఖాన్ సైనిక పరిపాలనతోనూ తమ్మకైక్య ప్రజా పోరాటాలను విచ్ఛిన్నం చేసేందుకు దాడులు చేయడమూ, అమానుషమైన సైనిక నియంతృత్వాన్ని స్థాపించారు నలుపు నలుపే నన్నట్లు మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల నైజం మరో మారు ఋజువైంది

మితవాద శక్తులు, విదేశాలనుంచి అందించిన ధన సహాయంతో భారతదేశ వ్యతిరేకాందోళనను మూడ మతోన్మాదోన్మత్త రెచ్చగొట్టాయి వీళ్లు, ప్రభుత్వ నిరంకుశాధికారులు, స్వార్థ ప్రయోజన బృందాలు కలసి తూర్పు పాకిస్తాన్‌లో కృత్రిమంగా రేపిన కరువు సృష్టించడంలో కృతకృత్యులైనారు. ఈ స్వార్థపరుల లక్ష్యాన్ని పెట్టుబడిదారీ వర్గీకులు కొన్ని ప్రోత్సహించాయి

ప్రతిపక్ష పార్టీల నాయకులంతా మౌలానా మౌదూదీ నవాబ్ జాదా నసరుల్లాఖాన్, మౌల్వీఫరీద్, అహమద్ హమీదుల్ హక్ చౌదరి లాంటివాళ్లు కొంతమంది తాత్కాలికంగా అయూబ్ వ్యతిరేకాందోళనలో సహకరించినప్పటికీ రౌండ్ టేబుల్ సమావేశానంతరం, వారి నిజ స్వరూపాలతో బైటపడ్డారు.

ఈ నాయకులు, వీరి అనుచరులూ మార్షల్‌లా ప్రకటించే సమయంవరకు పశ్చిమ బెంగాల్ నుంచి పాకిస్తాన్‌లోకి అయుధాలూ మందుగుండు సామగ్రీ రహస్యంగా దొరబడుతున్నారని అబద్ధప్రచారాల్లో మునిగిపోలేదు.

మార్షల్‌లా అనంతరం రద్దయిపోయిన ప్రజాతంత్ర కాపాడుకోవడం కమిటీ సమావేశకర్తలు, నేషనల్ అవామీలీగ్‌లో ప్రత్యర్థులుగా నాయకులైన నవాబ్ జాదా నసరుల్లాఖాన్ అలాంటి ప్రచారాన్ని బహిరంగంగా చేసిన వాళ్ళలో మొదటివారు. పెకింగ్ అనుకూల కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌కు ఆయుధాలు రహస్యంగా దాటవేయబడుతున్నాయని మార్చి 21 వ తేదీన ఒక ప్రకటన చేశారు.

"పాకిస్తానీయులకు వైట్ నుంచి ఆయుధాలూ మందుగుండుసామగ్రీ అందుతున్నవనీ, పెకింగ్ అనుకూల కమ్యూనిస్టులు తమ రాజ్యాధిపత్య సిద్ధాంతాలను చొప్పించడానికి ప్రజాతంత్ర పరిణామక్రమాన్ని అరికట్టడానికి పనిచేస్తున్నారనీ దేశంలో అరాజక పరిస్థితులను సృష్టించుతున్నారనీ నవాబ్‌జాదా వాపోయారు.

ఖాన్‌లాంటి అభివృద్ధి నిరోధకులు భారతీయ వ్యతిరేకతనూ, "విదేశీపెట్టుబడులనీ" పాత సాకులుజూపి రెచ్చగొట్టే ఎత్తుగడల కెదురు నవాలు లేకుండా పోలేదు

"వంగబంధు" షేక్ ముజిబుర్ రహమాన్ ఈ ప్రచారాన్ని సవాలుచేస్తూ, "గత 22 ఏండ్లుగా దేశాన్ని సైనిక సహాయంతో పరిపాలించిన అభివృద్ధి నిరోధకులమధ్య దేశాన్ని విభజన, నాశనంచేసి ఉద్ధరించే మితవాద పాత ట్రిక్కులవే ఎన్నుతప్పవు" అని అన్నారు.

అవామీలీగు దిన పత్రిక ఇత్తేఫాక్ ఈ అబద్ధపు వార్తలనూ, ప్రచారాలనూ ఇంకా తీవ్రంగా ఖండించింది

"ఈ నాటకాన్ని 21 ఏండ్లుగా జూస్తూనే ఉన్నాం తూర్పు పాకిస్తాన్ ప్రజలు తమ హక్కులను సాధించుకోడానికి ఉద్యమాన్ని ప్రారంభించి నప్పుడల్లా స్వార్థపర వర్గాలూ వాళ్ళ ప్రచారసాధనాలూ, ప్రతిసారీ భారతీయ ఏజెంట్లనూ "కనిపెడ్తూనే" ఉన్నాయి భాషా ఉద్యమంలో భారతీయ ధనమూ, సహాయమూ, ఆందరండలూ ఉన్నట్లు కనిపెట్టారు అలాగే ప్రాంతీయ స్వయం ప్రతిపత్తి ఉద్యమంలోనూ, చివరకు దారిద్ర్యాత్మకమైన పదూ సూత్ర కార్యక్రమంలో కూడా" అంటూ సంపాదకీయ వ్యాఖ్యలో ప్రాసింది

జమయతే ఇస్లామీ పాత్ర

మౌలానా మౌదూదీ యొక్క సంఘం జమయతే ఇస్లామీ అన్నింటికీ బలిదబ్బిన నేరం చేసింది "ఖురాన్ తగులబెట్టారు" అన్న కట్టుకథలను ప్రచారం చేయడానికి ప్రయత్నించింది

పాకిస్తాన్ పరిశీలకులు ఈ సంస్థయొక్క పాత్ర దర్శితను జ్ఞప్తికితెస్తున్నారు. 1950 తరువాతకాలంలో తమ మత సోదరులైన అహమదియాలను వదివేలమందిని ఊచకోత కోశారు. వీళ్ళంతా నిజమైన ముస్లింలు కాదనే సాకు. ఈ సంస్థకు చెందిన పిల్లు తమకుతాము అధిక్యతను ఆపాదించుకుని ఎవరు మహమ్మదీయులో ఎవరు కాఫిర్లో నిర్ణయించడానికి పూనుకున్నారు "హారిజే" అనే ఒక రకమైన వారపత్రిక ఈ జమయతే ఇస్లామీ అనేది ఒక పార్టీ గా తూర్పు పాకిస్తాన్‌లో లేకపోయినప్పటికీ, అది అభివృద్ధి నిరోధక శక్తులకు సహాయపడుతుందని ఎద్దేవగా వ్రాశింది. దీన్నిబట్టి యీసంస్థ దేశం బయటి నుంచి సహాయం పొందుతున్నదని ఋజువవుతున్నది.

ఈ పత్రికే మరో సారి వ్రాస్తూ పాకిస్తాన్‌లో ఒక విదేశీ దౌత్య కార్యాలయం అకస్మాత్తుగా ఒక స్థానిక బ్యాంకునుంచి ఒక్క మారుగా ఒకటిన్నరకోట్ల రూపాయల మొత్తాన్ని విత్‌డ్రా చేసివేసిందని వ్రాసింది

ఈ జమయతే ఇస్లామీ "ఖురాన్ దహనం" కథలు నిజమైన తరువాత మసీదులను తగుల బెట్టడం చూలీలను బలవంతంగా గడ్డాలను గొరిగించి అవమాన పరచడం లాంటి కార్యక్రమాల నేవో రూపొందించిందని పాకిస్తానీ పత్రికల్లో వార్తలు తరచుగా వస్తూ వచ్చినవి.

జాతీయ అవామీ పార్టీ కార్యదర్శి మహమదుల్ హక్ ఉస్మానీ, కార్మికవర్గాన్నీ, రైతాంగాన్ని స్వార్థపరులు రెచ్చగొట్టే పుకార్లను నమ్మవద్దనీ, అతిమితవాద నినాదాల వల్ల గానీ, లేక దౌర్జన్య దుర్మార్గంవల్ల గానీ ప్రభావితులు కారాదని హెచ్చరించారు.

అఖిలపక్ష విద్యార్థి కార్యాచరణ సమితి ఆహార సమస్యా పరిష్కారం కొరకు ఒక పట్టుత్ర కార్యక్రమాన్ని రూపొందించింది. దేశంలో అరాజకతనుండి తప్పించడానికి ప్రయత్నించుతోన్న అభివృద్ధినిరోధకుల దాడిని గురించి, దుస్సాహసికమైన ఎత్తుగడల గురించీ జాగరూకులుగా ఉండాలని ప్రజాతంత్రశక్తులకు హెచ్చరిక జేసింది.

మౌలానాభషానీ యొక్క ఒంటెత్తుధోరణిమాత్రం అత్యుదయశక్తులకు తీవ్రమైన అవరోధంగా వున్నది. విద్యార్థి కార్యాచరణ కమిటీలోని పోరాటానుకూలైన నాయకులుకూడా మౌలానాభషానీని గురించి ఆయన తన అంతర్యుద్ధాన్నివరిమీద ప్రకటిస్తున్నారని అడుగుతున్నారు. జాతీయ అవామీ పార్టీ నాయకులు కూడా అనంతస్థితి వెల్లడిస్తున్నారు

"మితిమీరిన అతివాదనినాదాల తెరమాటున ప్రజల ప్రయోజనాలకు విద్రోహం చేసే వారందరిపైనా ప్రజల తరపున నిలిచి పోరాడతామని" ఉద్ఘాటించుతున్నారు.

జమయతే ఇస్లామీకి చెందినవాళ్లు మౌలానా భషానీ మీద క్రూరమైన దాడి చేయడంతో విజ్ఞత గల వారందరూ భషానీ యెడల సానుభావం కనపరచారు.

ఇదిలా ఉండగా (1) నిజామె ఇస్లామీ. (2) నేషనల్ లీగ్ (నవాబ్జాదా గ్రూపు) (3) జాతీయ ప్రజా

[మిగతా 3వ పేజీలో]

కాంగ్రెస్‌ప్రభుత్వమే అనర్థాలకు కారణం

మధిర తాలూకా ఉభయకమ్యూనిస్టుపార్టీల కార్యకర్తల సమావేశం తీర్మానం

ఖమ్మం, ఏప్రిల్ 17

నాలుగుకోట్ల తెలుగుప్రజల భావ సమైక్యతను కాపాడుతూ తెలంగాణా ప్రజల హక్కుల రక్షణకై పోరాటాన్ని కొనసాగిస్తూ వుండాలని, ప్రత్యేక తెలంగాణా వాదాన్ని నిరసించాలని, ఇన్ని అనర్థాలకు కారణమైన కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దెదింపి, విశాలాంధ్రలో ప్రజారాజ్యాన్ని స్థాపించే దాకా ఐక్యాందోళన కొనసాగించాలని పిలుపునిస్తూ ఖమ్మం జిల్లా, మధిర తాలూకా కమ్యూనిస్టు కమిటీ (మార్క్సిస్టు), కమ్యూనిస్టుపార్టీల కార్యకర్తల సంయుక్త సమావేశంలో తీర్మానించారు

ఖమ్మంజిల్లా, మధిర తాలూకాకు చెందిన ఉభయ కమ్యూనిస్టుపార్టీల ముఖ్య కార్యకర్తల సంయుక్తసమావేశం యీ నెల 13వ తేదీన వైరాలోని శ్రీ వెంకటేశ్వర టూరింగ్ టాకీసులో జరిగింది 23 గ్రామాల నుంచి 9 రెండందల కార్యకర్తలు హాజరయ్యారు. సమావేశానికి శ్రీ ఉప్పలపాటి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఉభయ పార్టీలకు చెందిన తాలూకా కమిటీ కార్యదర్శులు శ్రీ చింతలపూడి జగ్గయ్య, శ్రీ నల్లమోతు వీరయ్యలతోపాటుగా జిల్లా నాయకులు శ్రీ దోడేపూడి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి వెంకటవతులు పాల్గొన్నారు. వీరితోపాటుగా విశాలాంధ్ర సమైక్యత కోసం కలసి వస్తున్న జిల్లా జనసంఘ నాయకులు శ్రీగద్దం సుబ్బారెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు.

తొలుత తాలూకా కమ్యూనిస్టు కమిటీ (మార్క్సిస్టు) కార్యదర్శి శ్రీ చింతలపూడి జగ్గయ్యగారు సమావేశ ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ సభాధ్యక్షుణ్ణి పరిచయం చేశారు

శ్రీ బోడెపూడి వెంకటేశ్వరరావు (మార్క్సిస్టు) ప్రసంగిస్తూ ఆంధ్రుల చరిత్ర. వారి పోరాటాలు గురించిన చరిత్రను సమగ్రంగా వివరిస్తూ యీనాడాలుగా వస్తున్న ఆంధ్రజాతి ఐక్యతనుగూర్చి ఉగ్గడించారు.

ఈనాడు కాంగ్రెసుపార్టీ ముఖ్య తగవులు పరిష్కరంగానే కొంతమంది నవవిద్యావ్యామోహపరులు తెలంగాణాకు అన్యాయం జరిగిందని మొసలి కన్నీళ్ళు కారుస్తూ అమాయక లేత హృదయాలైన విద్యార్థులలో విషబీజాలు కలిగించి సోదర ఆంధ్రులపైన రెచ్చగొట్టి తిరిగి ఆంధ్ర జాతికే చిచ్చుపెట్టి జూస్తున్నారన్నారు.

తర్వాత జిల్లాకమ్యూనిస్టు కమిటీసభ్యులు శ్రీ వానిరెడ్డి వెంకటవతి మాట్లాడుతూ యీ కాంగ్రెసు ప్రభుత్వం ఒక్క మన తెలంగాణా ప్రజలకేగాకుండా మొత్తం ఆంధ్ర జాతికే తీరని విద్రోహం చేసిందనీ, విశాలాంధ్ర సాధించుకున్నాం కాని ప్రజారాజ్యాన్ని యింకా మనకు రాలేదు. దానికోసమే మనమంతా సమైక్యఆందోళన సాగించాల్సిన అవశ్యకతను గురించి వివరించారు.

తదుపరి శ్రీ గద్దం సుబ్బారెడ్డి మాట్లాడుతూ యీ కాంగ్రెసుమంత్రులు, వారి దర్శకరూపాన్నే ఎంతో అన్యాయం కలుగుతుందని అనేకకోట్ల రూపాయలు ప్రజాధనాన్ని అపహరించి కుబేరులయ్యారని, మరోవైపున 20 ఏండ్ల కాంగ్రెసుపాలనలో కార్మికులు, రైతులుఎంతో కృంగిపోయారని, ఇలాంటి అరిష్టదాయకమైన కాంగ్రెసు ప్రభుత్వాన్ని సమూలంగా తొలగించేదాకా ప్రజలు విశ్రమించరాదన్నారు.

తదుపరి అఖిలపక్ష సమితి సభ్యులు శ్రీ వానిరెడ్డి వెంకటవతి మాట్లాడుతూ యీ కాంగ్రెసు ప్రభుత్వం ఒక్క మన తెలంగాణా ప్రజలకేగాకుండా మొత్తం ఆంధ్ర జాతికే తీరని విద్రోహం చేసిందనీ, విశాలాంధ్ర సాధించుకున్నాం కాని ప్రజారాజ్యాన్ని యింకా మనకు రాలేదు. దానికోసమే మనమంతా సమైక్యఆందోళన సాగించాల్సిన అవశ్యకతను గురించి వివరించారు.

తదుపరి శ్రీ గద్దం సుబ్బారెడ్డి మాట్లాడుతూ యీ కాంగ్రెసుమంత్రులు, వారి దర్శకరూపాన్నే ఎంతో అన్యాయం కలుగుతుందని అనేకకోట్ల రూపాయలు ప్రజాధనాన్ని అపహరించి కుబేరులయ్యారని, మరోవైపున 20 ఏండ్ల కాంగ్రెసుపాలనలో కార్మికులు, రైతులుఎంతో కృంగిపోయారని, ఇలాంటి అరిష్టదాయకమైన కాంగ్రెసు ప్రభుత్వాన్ని సమూలంగా తొలగించేదాకా ప్రజలు విశ్రమించరాదన్నారు.

తదుపరి అఖిలపక్ష సమితి సభ్యులు శ్రీ వానిరెడ్డి వెంకటవతి మాట్లాడుతూ యీ కాంగ్రెసు ప్రభుత్వం ఒక్క మన తెలంగాణా ప్రజలకేగాకుండా మొత్తం ఆంధ్ర జాతికే తీరని విద్రోహం చేసిందనీ, విశాలాంధ్ర సాధించుకున్నాం కాని ప్రజారాజ్యాన్ని యింకా మనకు రాలేదు. దానికోసమే మనమంతా సమైక్యఆందోళన సాగించాల్సిన అవశ్యకతను గురించి వివరించారు.

తదుపరి శ్రీ గద్దం సుబ్బారెడ్డి మాట్లాడుతూ యీ కాంగ్రెసుమంత్రులు, వారి దర్శకరూపాన్నే ఎంతో అన్యాయం కలుగుతుందని అనేకకోట్ల రూపాయలు ప్రజాధనాన్ని అపహరించి కుబేరులయ్యారని, మరోవైపున 20 ఏండ్ల కాంగ్రెసుపాలనలో కార్మికులు, రైతులుఎంతో కృంగిపోయారని, ఇలాంటి అరిష్టదాయకమైన కాంగ్రెసు ప్రభుత్వాన్ని సమూలంగా తొలగించేదాకా ప్రజలు విశ్రమించరాదన్నారు.

అఖిలపక్ష కమిటీ

తదుపరి ఆంధ్ర ప్రజల సమైక్యతను కాపాడుటకై తాలూకా అఖిలపక్ష సమన్వయ సంఘాన్ని ఎన్నుకున్నారు. యీ కమిటీకి ఉభయ కమ్యూనిస్టు పార్టీల కార్యదర్శులు సంధానకర్తలుగా ఆ యా పార్టీల కార్యవర్గ సభ్యులతోపాటుగా, అనంతరం తరువాత ఆ పార్టీ కార్యవర్గంకూడా దీనిలో భాగస్వామిగా ఒక బలమైన కార్యాచరణ కమిటీని ఎన్నుకున్నారు.

మధిర తాలూకా అఖిలపక్ష సదస్సును యీనెల 25 వ తేదీన వైరాలో జరపాలని దానికి అన్ని పార్టీల నాయకులను ఆహ్వానించాలని తీర్మానించారు. సదస్సు ఖర్చులకై విజ్ఞప్తి చేయగా అప్పటి కప్పుడే కార్యకర్తలనుంచి 300 రూపాయలు వాగ్దానాలు వచ్చాయి. సదస్సును పెద్ద ఎత్తున జరిపేలాగ ప్రజలను సమీకరించాలని కార్యకర్తలు ఉత్సాహంగా కార్యక్రమాన్ని తీసుకొని వెళ్ళారు.

ఏకగ్రీవంగా ఆమోదించబడిన తీర్మానం

గత మూడు మాసాలుగా తెలంగాణా రక్షణం పేరుతో ప్రారంభమైన ఉద్యమం రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేయాలనే నీతికి తిగజారినందుకు ఈ సమావేశం తన నిరసనాన్ని వ్యక్తంచేస్తున్నది. తెలంగాణా రక్షణల విషయంలో క్రింది తర్పులు వెంటనే తీసుకోవాలని కోరారు

తెలంగాణా రక్షణలు అమలు జరిపేందుకు రాజ్యాంగాన్ని సవరించాలి.

పోడంపాడు ప్రాజెక్టు సమగ్ర పథకాన్ని తక్షణమే ప్రారంభించాలి

నాగార్జునసాగర్ ఎడమకాలువ పనిత్వరగా సాగించాలి.

వరంగల్ పట్టణంలో కాకతీయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలి.

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ యిన్నాళ్లుదాటి దుక్కయినదాం ఫ్యాక్టరీ. దీనికల్లలో నిమెంటు ఫ్యాక్టరీలు నిర్మించడం ద్వారా ఖమ్మం జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యాలి

ఇవి అనర్థాలకు మూలమైన యీ కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దెనుండి దింపి విశాలాంధ్రలో ప్రజారాజ్యాన్ని స్థాపించేదాకా తెలుగుప్రజలంతా సమైక్యంగా పోరాడాలి.

శ్రీ దాసరి చలమయ్య మృతి

రేపల్లె తాలూకా, పట్టణ కమ్యూనిస్టుకమిటీల సంతాపం

రేపల్లె, ఏప్రిల్ 16

గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా మృత వీరుడు దాసరి సుబ్బయ్య తండ్రి చలమయ్య ఈ నెల 9 వ తేదీన చనిపోయారు ఆయన వయస్సు 85 సంవత్సరాలు ఆయనకు ఇద్దరు కుమార్తెలు, 3గురు కుమారులుండ్రు. 3గురు మనుమలుండ్రు.

శ్రీ చలమయ్య తన కుమారుడు చని పోయిననాటినుండి పార్టీకి సానుభూతిపరునిగా ఉంటున్నారు. తాలూకా మృతవీరుల స్మారక సభలకు అనేక సార్లు అధ్యక్షత వహించారు. వారి స్వగ్రామమైన యాకుపల్లిలో ఆయన మృతి చెందారు

వీరి మరణానికి తాలూకా కమ్యూనిస్టు సమితి, రేపల్లె పట్టణ కమిటీ, యిబుకపల్లి శాఖ తోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబానికి తమ గాఢ సంతాపాన్ని తెలియజేశారు.

మృతిచెందాడని తెలిసినవెంటనే తాలూకా కమిటికార్యదర్శి శ్రీ పేకా కోటేశ్వరరావు మండల భాస్కరరావు, పద్దాల వెంకటేశ్వర్లు వెళ్ళి వారి కుటుంబాన్ని ఓదార్చారు.

గ్రామ శాఖ తరపున శ్రీమతి గుమ్మడి రాజేశ్వరి, గుత్తికొండ సుబ్బారావు, గోగినేని సత్యనారాయణలుకూడా పరామర్శించారు.

సదాశివపల్లెలో బహిరంగసభ

కరీంనగర్, ఏప్రిల్ 16

కరీంనగర్ తాలూకా సదాశివపల్లెలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది సభకు గ్రామశాఖ కార్యదర్శి శ్రీ యస్ రాజిరెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ వి సిద్ధాంతం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ డి మల్లయ్య ప్రసంగించారు

తెలంగాణా ప్రజలకు జరిగిన అన్యాయమే ఈనాటి కష్టనష్టాలకు కారణమని ఇందుకు బాధ్యులైన బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా యివ్వాలని సభ డిమాండ్ చేశారు.

చొప్పరమెట్లవద్ద బండితో లారీ 'ఢీ'

బస్ శ్రీ మృతి

నూజివీడు, ఏప్రిల్ 17

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా చొప్పర పెట్ల గ్రామంవద్ద ఈ నెల 10 వ తేదీన లారీ ఒకటి వెనుకగా వచ్చి ఒక బండిని ఢీ కొనగా బండి వెనుక నడుస్తున్న స్త్రీ మరణించింది

ఈవరమెట్ల గ్రామానికి చెందిన ఆ బండి వెనుక నడుస్తున్న శ్రీ పేడ సుందర సరస్వతి అని తెలియ వచ్చింది ఈ సందర్భంగా మరో ఇద్దరు పురుషులు గాయపడి స్పృహ కోల్పోయారు

బండిక్రాలు మిగతా సామాను విరిగి వెళ్లారెదరయి పోయాయి

లారీని పట్టుకోవటంలో పోలీసువారు తమ ఆశక్తతను వెలిబుచ్చుతున్నారు.

కుల, మత, వర్గరహిత సమాజ స్థాపనావశ్యకత

ఖమ్మంజిల్లా భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షుని వివరణ

ఖమ్మం, ఏప్రిల్ 17

దేశంలో నేటికీ కొన్ని ప్రాంతాలలో వర్గతత్వాలు, కులతత్వాలు, జరగడం విచారకరం. కుల మత వర్గ రాహిత్యాన్ని నిర్మూలించడానికి పనిచేయటం తమ నమ్మకమని భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షుడు శ్రీ పి సిద్ధాంతం తెలిపారు

ఖమ్మంజిల్లా భారత్ సేవక్ సమాజ్ ప్రథమవార్షిక సమావేశం యీనెల 2 వ తేదీ నుంచి 5 వ తేదీవరకు ఖమ్మం నగర్ గ్రామంలో జరిగింది తాలూకాల పాలు జరిపిన యీ మహాసభలో కార్యకర్తలకు అధునాతన వ్యవసాయం, కమ్యూనియల్ బ్యాకింగ్ గాంధీ సిద్ధాంతము, ప్రకృతి వనరులు వ్యాయామ సేవాదళాలవ్యవస్థకు సంబంధించిన సంస్కృతి పంచాయితీరాజ్ వ్యవస్థ మున్నగునంశాలను బోధించారు.

ఉదయకాలం జరిగిన ప్రతినిధుల సమావేశంలో ఈనెలపరీక్షలను ఆమోదించారు.

ఖమ్మంలో కార్యాలయ శిక్షణను ప్రారంభించి విద్యార్థుల కోసం రెండు హాస్టళ్ళు నడిపాలని ఎట్టుణ ప్రాంతాలలో ఆధునిక పరికరాలతో, ప్రాథమిక పాఠశాలలు నడపాలని ఎలక్ట్రిసిటీ వున్న ప్రదేశాలలో గ్రామ శక్తికో పరుపడే అంబర్ చరకా కేంద్రాలు నిర్వహించాలని, 100 మందినిటి బాలురు ప్రవేశించాలని, యింకా మహిళా సంక్షేమ కేంద్రాలు యువజన వ్యాయామ శాలలు నడపాలని మున్నగు తీర్మానాలు గావించారు

5 వ తేదీ రాత్రి జరిగిన బహిరంగసభలో శ్రీ మూర్తిరాజు, తదితర ప్రముఖులు ప్రసంగించారు.

గన్నవరం హైస్కూలు వార్షికోత్సవం

తరిగొప్పుల, ఏప్రిల్ 17

గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలవార్షికోత్సవం ఇటీవల జరిగింది సర్పంచ్ శ్రీ శాస్త్రి వెంకటేశ్వరరావు జండా ఎగురవేశారు శ్రీ వేముల్ల కోదండరామయ్య సభకు అధ్యక్షతవహించారు

హెడ్ మాస్టరు ఏ ఎంటి శ్రీ గౌరీశంకరం ప్రధానోపాధ్యాయుడు శ్రీ నారాయణరావు శ్రీ వెంకటేశ్వరరావు ప్రభృతులు మాట్లాడారు ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ శాస్త్రి తాతయ్య బహుమతి ప్రదానం చేశారు భూమి తనకా ధ్యాంశ కార్యదర్శి శ్రీ మాలెంపాటి రామానుజయ్య నాటకంలో పక్కగా నటించిన బాలునికి బహుమతి ఇచ్చారు

గోదావరి బ్యారేజి నిర్మాణం చేపట్టాలి

తూర్పు గోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం డిమాండ్

రాజమండ్రి ఏప్రిల్ 17

గోదావరి బ్యారేజి నిర్మాణం వెంటనే చేపట్టాలని తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈనెల 11. 12 తేదీలలో రాజమండ్రి కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో శ్రీ పాలంకర్ల పనసరామన్న అధ్యక్షతన జరిగింది

దవళేశ్వరం ఆనకట్టకు నీటిలో ఉన్నా యనీ, నీటికి మరమ్మత్తులు చేయాలనీ గుల్లాతి కమీషన్ చెప్పి చాలాకాలం అయింది. వాటన్ మహాశయుడు ఆనకట్టను నిర్మించిన కాలపరిమితి దాటి దశాబ్దాలన్నర అయింది

యకరానికి రు. 60 లు బెటర్‌మెంటు లెవీ అయిదు సంవత్సరాల వాయిదాలమీద రైతాంగం ఇస్తే దవళేశ్వరం వద్ద బ్యారేజి నిర్మాణానికి పూనుకుంటామని ప్రభుత్వంచెప్పిన ప్రకారం డెల్టా రైతాంగం ప్రాతమూలకంగా బెటర్‌మెంటు లెవీ ఇస్తామని అంగీకరించడమే కాక ఈ సంవత్సరం పన్నులతో మొదటి వాయిదా చెల్లిస్తున్నారు.

కాని ఈమధ్య అసెంబ్లీలో ఇంకా వాటర్ అండ్ పవర్ బోర్డు టెక్నికల్ కాంక్షన్ రాలేదని పకటించబడింది. రైతాంగంహామీ ఇచ్చారకూడాగవర్నమెంటుటెక్నికల్‌శాంక్షన్ పొందకబోవడం శోచనీయం. ఈ ప్రభుత్వ వైఖరిని గర్హిస్తూ రైతాంగం ఈ విషయమై ఆందోళన చేయాలని ఈ సమావేశం ఒక తీర్మానంలో కోరింది

ఆంధ్ర సమైక్యతా ప్రచారం చేయాలని, పార్టీ నిధి వసూలుచేయాలని తీర్మానించింది.

వేసవి సెలవులకు ముందు తాత్కాలిక టీచర్లను తొలగించకుండా ఉత్తర్వులివ్వాలి

విజయవాడ ఏప్రిల్ 17

ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) నాయకులు శ్రీయుతులు వి విజయరామరాజు వి వి సుబ్బయ్య క్రింది ప్రకటన చేశారు.

వేసవి సెలవులకు ముందు తాత్కాలిక టీచర్ల నందరి ఉద్యోగాలనుండి తొలగించడం - తిరిగి జూలైలో పాఠశాలలు తెరవగానే నియమించడం జరుగుతున్నది దాని ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయ ప్రతినిధులు కృషివలన అలా తొలగించకుండా తాత్కాలిక టీచర్లందరూ కర్తవ్యనిరతులై వుండటమే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ వస్తోంది

కాని గతసంవత్సరం రిట్రెంచిమెంటులో ఒక భాగంగా 1967 మే 1 వ తేదీ తర్వాత నియమించబడిన టీచర్లనందరి, 68వ సంవత్సరం వేసవి సెలవులకు ముందే తొలగించాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది కాని తీవ్ర ఆందోళన తర్వాత ఈ ఉత్తర్వు ఉపసంహరించుకోబడింది.

1969 వ సంవత్సరంలో - వేసవి సెలవులకు ముందు తాత్కాలిక టీచర్లందరూ తొలగింపబడతారు. చాల జిల్లాలలో - వెలెక్షన్లు జరిగి పాసయ్యి తయారు చేయబడలేదు అందువల్ల సంవత్సరాలకొలది తాత్కాలికంగా పనిచేస్తున్న టీచర్లను తొలగించడం తిరిగి ఉద్యోగ నియామకాలకు మేనేజిమెంట్ల దయా - దాక్షిణ్యాలకు వారిని గురిచేయడం న్యాయ